ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 6 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 15 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAD,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

వార్ వన్ సైడ్

సిఎస్‌కెపై సన్ రైజర్ ఘన విజయం

తెలంగాణకు ఎల్లో అలర్ట్

ఆ సమయంలో బయటికి రావొద్దంటూ సర్కారు హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. వడగాలు వీస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జనం బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దీంతో తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది.
ఎండ సమయంలో ప్రజలు బయటకు రావొద్దని అప్రమత్తం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం హెల్త్ అడ్వైజరీని విడుదల చేసింది. వాతావరణ శాఖ వడగాల్పుల హెచ్చరికల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల ప్రాంతంలో పౌరులు బయటకు రావద్దని తెలంగాణ ఆరోగ్యశాఖ సూచించింది.ఎండల తీవ్రత అధికంగా ఉన్న సమయంలో మద్యం, టీ, కాఫీతోపాటు చక్కెర స్థాయిలు అధికంగా ఉండే కూల్ డ్రింక్స్ కు

➢ మిగతా 2లో..

ఢిల్లీ లిక్కర్ కేసులో

కీలక పరిణామం..

కవితను తిహార్ జైలులోనే విచారించనున్న సిబిఐ
ఎమ్మెల్సీ కవితను విచారించేందుకు కోర్టు అనుమతి కోరిన సీబీఐ..
నేడు రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్
షరతులతో అంగీకరించిన న్యాయస్థానం
ఒక రోజు ముందుగా జైలు అధికారులకు సమాచారం
లేడీ కానిస్టేబుల్ సమక్షంలో తిహార్ జైలులోనే కవిత విచారణ

• 2లో

అన్ని పంటలకు బోనస్ ఇచ్చేదాకా

వెంటాడుతాం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ సీరియస్

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)
ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన అనంతరం.. సిరిసిల్లలో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. రైతులు బ్యాంకులకు ఉరుకుంద్రి.. డిసెంబర్ 9 నాడు సంతకం చేస్తా.. 2 లక్షల రుణమాఫీ చేస్తా.. అని రేవంత్ రెడ్డి చెప్పిండు అని కేసీఆర్ గుర్తు చేశారు. ఆ హామీ ఎక్కడికిపోయిందని.. డిసెంబర్ 9న వెళ్లి ఎన్ని రోజులు అయ్యిందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతుందని.. ఇంకా దాని మీద ఊసే లేనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.
ఇవాళ బ్యాంకులు వచ్చి రైతులకు నోటీసులు ఇస్తున్నారని.. వాళ్లను అడిగితే తమకు సంబంధం లేదని.. రాజకీయంగా ఇలాంటి మస్త్ ప్రకటనలు చేస్తారని.. తమకు డబ్బులొస్తేనే లెక్క అని బ్యాంకర్లు చెబుతున్నారని అన్నారు. మీ పాగల్ పని వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమే సంక్షోభానికి గురయ్యే పరిస్థితి వచ్చిందని.. అయినా కూడా రైతు రుణమాఫీ మీద ఉలుకు పలుకు లేదని మండిపడ్డారు. దీనికి

➢ మిగతా 2లో..

గజరాజు.. గజగజ

గ్రామాలలో భయం భయం ..

• 2లో

ఆ ఐదు గ్రామాలు తెలంగాణాలో కలుపుతాం

కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక మేనిఫోస్టోలో ప్రకటించిన రాహుల్

• 2లో

వడ్డీ రేట్లు యధాతథం.

5.7 శాతానికి తగ్గిన ద్రవ్యోల్బణం
ఏడో సారి రెపో రేట్ 6.5శాతం కొనసాగింపు
రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతానికి తగ్గే ఛాన్స్
ఈ ఏడాది వృద్ధి 7శాతంగా అంచనా
ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)
ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షా సమావేశం శుక్రవారం ముగిసింది. కీలకమైన రెపో రేటుని వరుసగా ఏడవసారి 6.5శాతంగా కొనసాగిస్తూ ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ(ఎంపీసీ) నిర్ణయించింది. ఈ మేరకు ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు అనుకూలంగా

➢ మిగతా 2లో..

నేడు తుక్కుగూడలో కాంగ్రెస్

జనజాతర సభ

రానున్న ఖర్గే, రాహుల్, ప్రియాంక
ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం
'పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారెంటీ'లను విడుదల చేయనున్న రాహుల్

నోట్లు ముద్రించే మిషన్లు పెడతారా?:

కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి సెటైర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా లోక్?సభ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్?కు లేదన్నారు. డిక్లరేషన్లు, గ్యారంటీలంటూ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో

➢ మిగతా 2లో..

అన్ని పంటలకు బోనస్ ఇచ్చేదాకా
వెంటాడుతాం

ఎవరు జవాబుదారీ అని మండిపడ్డారు. బ్యాంకులు నోటీసులిస్తుంటే ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ అంశాన్ని వెంటనే తేల్చాలని.. లేదంటే మిమ్మల్ని వేటాడుతాం.. వెంటాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

'అన్ని పంటలు కొంటాం.. అన్నింటికీ బోనస్‌లు ఇస్తామని చెప్పింద్రు. కానీ ఇవాళ జొన్న పంటను సగమే కొంటామని అంటున్నారు. జొన్న పంటకు బోనస్ ఇచ్చి పూర్తి పంటను ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేస్తున్నా. వర్షాకాలం వడ్లు వస్తే దానికి బోనస్ ఇవ్వలేదు. క్వింటాల్‌కు 500 ఇస్తామని చెప్పి ఇయ్యలే. ఇవాళ కొనుగోలు కేంద్రాలు పెట్టినమని చెప్పింద్రు.. కానీ బోనస్ ఇస్తారా? లేదా? అనేదాని మీద ఉలుకులేదు.. పలుకు లేదు. ఇవ్వకపోతే మిమ్మల్ని వెంటాడుతాం.

ఇదే రిఫరెండం అనుకుని ఓటేయమని మీరే చెప్పింద్రు కదా.. మీ సంగతేంటో ప్రజలు చూపిస్తారు. బోనస్ ఇవ్వకపోతే.. బోగస్ అని మీకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతారు. కర్రు కాల్చి వాత పెడతరు.' అని కేసీఆర్ హెచ్చరించారు. బోనస్‌కు ఎలక్షన్ కోడ్ అడ్డురాదని చెప్పారు. ' మీకు చిత్తశుద్ధి ఉంటే. బోనస్ ఇస్తామని మాట ఇచ్చామని ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలి. ఎన్నికల సంఘాన్ని పర్మిషన్ అడగాలి. ఒకవేళ పర్మిషన్ ఇవ్వకపోతే ఏ రైతుకు ఎంత బోనస్ రావాలని లెక్క చేసి.. 13న ఎన్నికల పోలింగ్ అయిపోయిన తర్వాత ఇవ్వండి.' వివరించారు. బోనస్ ఇచ్చేదాకా వదిలిపెట్టమని.. బీఆర్ఎస్ వెంటాడుతుందని హెచ్చరించారు. రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

గజరాజు.. గజగజ

ఆదిలాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

కాగజ్నగర్ అటవీ ప్రాంతంలో గజరాజు అలజడి సృష్టిస్తోంది. రెండు రోజులుగా పెంచికల్పేట్ బెజ్జూర్ , సిర్పూర్ టీ, చింతల మానేపల్లి మండలాల్లో ఏనుగు తిరుగుతుండటంతో జనం భయాందోళకు గురవుతున్నారు. గురువారం రాత్రి కొండపల్లి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు ఎదురుగా వచ్చింది. దీంతో డ్రైవర్ బస్సును అక్కడే కొద్దిసేపు ఆపారు. ప్రయాణికులు ఏనుగు ఫోటోలు, వీడియోలు సెల్ ఫోన్లలో బంధించారు. 60 మంది ట్రాకింగ్ టీం, మూడు డ్రోన్ కెమెరాలతో ఏనుగు ఆచూకీ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

ప్రకృతి వనంలో బీభత్సం

పెంచికల్పేట్ మండలం కమ్మర్గాం సమీపంలో శుక్రవారం ఉదయం గజరాజు బీభత్సం సృష్టించింది. వరి పొలంలో ఆహారం తిన పల్లె ప్రకృతి వనాన్ని చిందరవందర చేసింది. ఏనుగు కనిపిస్తే రెచ్చగొట్ట వద్దని, అరుపులు కేకలతో బెదిరించవద్దని సీఎఫ్ఓ శాంతారామ్ తెలిపారు. అలా చేస్తే ఏనుగు ద్వారా ప్రాణ హాని కలిగి అవకాశం ఉందని చెప్పారు.

ప్రాణహితకు చేరువలో..

ప్రాణహిత నదికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలోని మొర్రిగూడ వద్ద ఏనుగు సంచరిస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం ప్రాణహిత తీరం వైపు అడుగులు వేస్తూ గ్రామస్తులకు కనిపించింది. 4 కిలోమీటర్ల దూరం నుంచి నీటి జాడను కనిపెట్టే స్వభావం కలిగిన ఏనుగు.. 2 కిలోమీటర్ల దూరం నుంచి మనిషి కదలికలను పసిగట్టడం గమనార్హం . రోజుకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల ఆహారం, సగటున రోజుకు 125 లీటర్ల నీటిని సేవించడం దాని దిన చర్య. దారి తప్పి వచ్చిన ఏనుగు ఈరోజు రాత్రి వరకు ప్రాణిహిత తీరం దాటి మహారాష్ట్రకు వెళ్తుందని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో
కీలక పరిణామం..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తాజాగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ విచారణకు అనుమతి ఇస్తూ రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.తమ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. దీంతో సీబీఐకి అనుమతి ఇస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో జైల్లోనే ఆమెను విచారించాలని న్యాయస్థానం తెలిపింది. విచారణకు ముందు అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పింది. అలాగే విచారణ సమయంలో మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని ధర్మాసనం షరతు పెట్టింది.ఇక విచారణలో కవిత స్టేట్‌మెంట్‌ను సీబీఐ అధికారులు రికార్డ్ చేయనున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆడిటర్ బుచ్చిబాబు ఫోన్‌లో దొరికిన సమాచారం ఆధారంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారించనుంది. అలాగే భూముల కొనుగోలు వ్యవహారంపై కూడా ప్రశ్నించినుంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చిన వంద కోట్ల వ్యవహారంపై సీబీఐ లోతుగా ప్రశ్నించనున్నట్లు సమాచారం.ఇదిలా ఉంటే తమ కుమారులకు పరీక్షలు జరుగుతున్నందున తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ కోర్టులో కవిత పిటిషన్ వేశారు. గురువారం విచారించిన న్యాయస్థానం తీర్పును సోమవారానికి రౌస్ అవెన్యూ కోర్టు రిజర్వ్ చేసింది. తాజాగా సీబీఐ విచారణకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 15న కవితను, మార్చి 21న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఇద్దరికీ జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం ఇద్దరూ తీహార్ జైల్లో ఉంటున్నారు. ఇద్దరి బెయిల్ పిటిషన్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి.

నేడు తుక్కుగూడలో కాంగ్రెస్
జనజాతర సభ

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శనివారం నిర్వహించనున్న భారీ బహిరంగసభ ద్వారా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించనున్నది. దీనికి రాజీవ్‌గాంధీ ప్రాంగణంగా, జనజాతర సభగా ఆ పార్టీ నామకరణం చేసింది. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని జన సమీకరణ, ఏర్పాట్లను స్వ యంగా పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల జాతీయ మ్యానిఫెస్టోను ఇదే సభా వేదికపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విడుదల చేస్తారని పీపీసీ పేర్కొన్నది.

ఈ సభకు 10 లక్షల మంది హాజరయ్యేలా జన సమీకరణకు ప్లాన్ చేసినట్టు తెలిపింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి న సెంటిమెంట్‌తో పార్లమెంట్ ఎన్నికలకు కూడా ఇక్కడి నుంచే శంఖారావం పూరిస్తున్నట్టు పీసీసీ అధినేత, సీఎం రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలాల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణకు ప్లాన్ చేయడంతోపాటు 70 ఎకరాల్లో సభ ప్రాంగణం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల కోసం ఏఐసీసీ రూపొందించిన మ్యానిఫెస్టోలో 'పాంచ్ న్యాయ్.. ప చ్చీస్ గ్యారెంటీ' పేరుతో ఐదు రకాల ప్రధాన హామీలు ఇస్తున్నట్టు పీసీసీ పేర్కొన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వందరోజుల పాలన విజయాలతోపాటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై సభలో పార్టీ ప్రకటిస్తుందని పేర్కొన్నారు.

నోట్లు ముద్రించే మిషన్లు పెడతారా?:

అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. బాబు జగ్జీవన్?రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

బాబు జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజాస్వామ్య వాది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బాబు జగ్జీవన్ రామ్?దేశానికి ఎంతో సేవ చేశారని తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించారని బాబు జగ్జీవన్?రామ్ సేవలను కొనియాడారు.

జనతా పార్టీ ఆయనని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ మాత్రం దళితుల్ని ప్రధాని కాకుండా అడ్డుకుందని కిషన్?రెడ్డి విమర్శలు గుప్పించారు. విషప్రచారం చేసి ఆయనను ప్రధాని కాకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని తెలిపారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా ఆయన స్ఫూర్తితోనే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు కిషన్ రెడ్డి.

ఏఐసీసీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోపై కిషన్?రెడ్డి వ్యంగాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నోట్లను ముద్రించే మిషన్లు పెడతారేమోనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ముందు గత ఎన్నికల్లో యువత, మహిళా, రైతు డిక్లరేషన్ పేరుతో ఏయే గ్యారంటీలు ఇచ్చారో దమ్ము ధైర్యం చిత్తశుద్ధి ఉంటే అమలు చేసి చూపించాలని కిషన్?రెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసినా లోక్?సభ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక సీట్లు వస్తాయని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి సానుకూల వాతావరణం ఉందని, ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసినా.. డబ్బులు ఖర్చు పెట్టినా సార్వత్రిక ఎన్నికల్లో డబుల్ డిజిట్ సీట్లు బీజేపీకే వస్తాయని కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

తొలి తరం ప్రముఖ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత

దూరదర్శన్ లో తొలి న్యూస్ ప్రెజంటర్

1983 నవంబర్ 14న తొలిసారిగా వార్తలు చదివిన శాంతి స్వరూప్

టెలీప్రాంప్టర్ లేకుండా తప్పుల లేకుండా చదవడం ఆయన ప్రత్యేక

తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర

2011 వరకు దూరదర్శన్ లోనే జీవితం

హైదరాబాద్ తెలుగులో మొట్టమొదట న్యూస్ రీడర్ గా గుర్తింపు పొందిన శాంతిస్వరూప్ ఇక లేరు. శాంతి స్వరూప్ శుక్రవారం ఉదయం గుండె పోటుతో కన్నుమూశారు. హైదరాబాదులోని మలక్ పేటలో ఉన్న యశోద ఆసుపత్రిలో గుండెపోటు అనంతరం చికిత్స పొందుతూ ఆయన కోలుకోలేక మృతి చెందారు

తొలితరం యాంకర్ కమ్ న్యూస్ రీడర్

తెలుగు ప్రజలకు వార్తలు చెప్పిన మొట్టమొదటి వ్యక్తి శాంతి స్వరూప్. ఇప్పుడన్న ఛానెల్స్ అప్పుడు లేవు, ఇప్పున్నంత మంది యాంకర్లుకూడా అప్పుడు లేరు. ముఖ్యంగా చాలా కాలం పాటూ తెలుగుకు ఒక మేల్ యాంకర్, ఒక ఫిమేల్ యాంకర్ మాత్రమే ఉండేవారు. అలాంటి టైమ్‌లో శాంతి స్వరూప్ తెలుగు న్యూస్‌కు చుక్కానిలా పని చేశారు.

ఆయన రాత్రి తొమ్మది గంటల న్యూస్ ఎప్పుడు చదువుతారా అని ఎదురు చూసేవారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011 వరకు శాంతి స్వరూప్ వార్తలు చదువుతూనే ఉన్నారు.

1983లో మొదటి సారి వార్తలు..

1980లో యాంకర్ రోజారాణితో శాంతి స్వరూప్‌కు వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం వీరిద్దరూ అమెరికాలో ఉంటున్నారు. 1983 నవంబర్ 14న సాయంత్రం 7 గంటలకు ఫస్ట్ బులెటిన్ అప్పట్లో ఒక సంచలనం అయింది. అప్పుడే మొట్టమొదటిసారిగా శాంతి స్వరూప్ లైవ్‌లో న్యూస్ చదివారు. 1978లోనే ఆయన ఉద్యోగంలో చేరినా వార్తలు చదివింది మాత్రం 1983లో. అప్పట్లో టెలీ ప్రాంప్టర్ కూడా ఉండేది కాదు. స్క్రిప్ట్‌ను బట్టీ పట్టి వార్తలు చెప్పేవారు శాంతిస్వరూప్. టీవీల్లోకి రాక ముందు ఈయన కొంతకాలం ఆకాశవాణిలో పనిచేశారు.

విలక్షణ శైలి

శాంతి స్వరూప్ పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే. ఎలాంటి కార్యక్రమమైనా ఏకధాటిగా నడపగల దిట్ట.రామంతాపూర్‌లోని టీవీ కాలనీలో ఆయన నివాసం. 20ఏళ్లకు పైగా తెలుగు వార్తలు చదివిన ఏకైక వ్యక్తిగా శాంతి స్వరూప్ ఘనత వహించారు. వార్తలు చదవడంలో ఆయనది విలక్షణమైన శైలి. ఎలాంటి వార్త అయినా ఒకేలా చదవడం ఆయన ప్రత్యేకత.

రాహుల్ జీ మోసపూరిత హామీలిచ్చి మరోసారి మోసం చేయవద్దు



హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీమంత్రి హరీష్ రావు లేఖ రాశారు. మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి.. మళ్ళీ ప్రజలను మోసం చేయొద్దు అని సూచించారు. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలను గుప్పిస్తూ మేనిఫెస్టోలను విడుదల చేశారు.. రెండు సందర్భాల్లోనూ అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్ లో మీరే అధికారంలోకి వచ్చారు. కానీ అప్పుడు ఇచ్చిన హామీలు వేటిని అమలు చేయలేదని లేఖలో ప్రస్తావించారు. 2023లో కూడా తెలంగాణలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. ఆ తర్వాత అన్ని హామీలను విస్మరించారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు.. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అనేకసార్లు మాటతప్పిన మీరు, మళ్ళీ ఏ నైతిక ధైర్యంతో మ్యానిఫెస్టో విడుదల చేస్తున్నారో అర్థం కావడం లేదు.. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా? ఒక్కదానినైనా అమలు చేశారా? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? అని ప్రశ్నించారు.

మీ గ్యారంటీలకే దిక్కులేదు

%"గత ఏడాది చివర్లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చింది. 6 గ్యారంటీల పేరుతో మహిళలు, రైతులు, పేదలకు ఇచ్చిన హామీలే కాకుండా మానిఫెస్టోలో కూడా అనేక రకాలైన హామీలను గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మాది గ్యారెంటీ అని మీరు, మీ సోదరి ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కూడా ప్రకటించారు. మాదే గ్యారెంటీ అని, ఇదే వారంటీ అని మీరు ట్వీట్లు కూడా చేశారు"అని పేర్కొన్నారు. "మీ మాటలు నమ్మి, మీపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించారు. రాష్ట్రంలో డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసే సందర్భంగా కూడా ఆరు హామీలకు చట్టబద్ధత కల్పించే పత్రంపై మీ సమక్షంలోనే సంతకాలు కూడా చేశారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి 120 రోజులు అవుతుంది. కానీ మీరిచ్చిన హామీలేవి తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదని" లేఖలో తెలిపారు.

తెలంగాణకు ఎల్లో అలర్ట్

దూరంగా ఉండాలని కోరింది. ఎందుకంటే.. ఇవి శరీరంలో ద్రవాలను కోల్పోయేలా చేస్తాయని, అందుకే ఎండపూట వాటిని తాగవద్దని ఆరోగ్యశాఖ ప్రజలకు సూచించింది. అంతేగాక, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ఫ్లూయిడ్స్, మందులు అందుబాటులోని ఉంచామని తెలిపింది.మరోవైపు, శుక్ర, శనివారాల్లో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. హైదరాబాద్?లోనూ తీవ్రమైన వడగాల్పులు ఉంటాయని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 42-43 దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 సమయంలో ప్రజలు బయటకు రావద్దని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.వడగాల్పుల తీవ్రత ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లేటప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అయితే, ఏప్రిల్ 7 తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొంది.

వార్ వన్ సైడ్

హైదరాబాద్: సొంత మైదానంలో హైదరాబాద్ మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. ఉప్పల్ వేదికగా చెన్నైతో జరిగిన పోరులో 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులుచేసింది. శివమ్ దూబె (45), రహానె (35), జడేజా (31) రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఘన విజయం సాధించింది. మార్ క్రమ్ (50), అభిషేక్ శర్మ (37) చెలరేగి ఆడారు. హెడ్ (31) విలువైన పరుగులుచేశాడు.

ఆ ఐదు గ్రామాలు తెలంగాణాలో కలుపుతాం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణాలో కలుపుతామని తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక మేనిఫోస్టో ప్రకటించింది.ఈ ఐదు విలీన గ్రామాలను తెలంగాణలో తిరిగి కలుపుతామని తెలిపింది. ఢిల్లీ నుంచి న్యాయ్ పత్ర పేరుతో మేనిఫెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలిసి విడుదల చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో పోలవరం ముంపు మండలాలు కలిసిన విషయం తెలిసిందే. భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకలపాడు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.

వడ్డీ రేట్లు యధాతథం.

ఓటు వేశారని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. ద్రవ్యోల్బణం కట్టడి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. దీంతో ఎస్‌డీఎఫ్(స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ) రేటు 6.25శాతంగా, ఎంఎస్ఎఫ్(మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ), బ్యాంక్ రేటులు 6.75శాతంగా కొనసాగనున్నాయి.

ధరలు తగ్గుముఖం పట్టడంతో..

ద్రవ్యోల్బణం 9 నెలల కనిష్ఠ స్థాయి 5.7శాతానికి తగ్గిందని శక్తికాంత దాస్ వెల్లడించారు. ఆహార పదార్థాలు, ఇంధన ధరలు మినహా ఇతర ప్రధాన కేటగిరీలలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని చెప్పారు. ద్రవ్యోల్బణం ఆర్బీఐ లక్ష్యానికి చేరువవుతోందని తెలిపారు. ప్రస్తుత ఏడాది రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతానికి తగ్గవచ్చునని అంచనా వేస్తున్నట్టు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దృఢమైన ఆర్థిక వృద్ధి అవకాశాలు ద్రవ్యోల్బణంపై ఆధారపడి ఉంటాయని, అందుకే ధరల తగ్గుదలపై దృష్టి కేంద్రీకరించామని చెప్పారు. ద్రవ్యోల్బణం విషయంలో ఆర్బీఐ అప్రమత్తంగా ఉందన్నారు.

ఈ ఏడాది వృద్ధి 7 శాతంగా అంచనా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత్ 7శాతం వృద్ధి సాధించే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ అంచనా వేశారు. ఏప్రిల్ %--% జూన్ త్రైమాసికంలో 7.1శాతం, జులై %--% సెప్టెంబర్ త్రైమాసికంలో 6.9శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇక ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం స్థిరంగా కనిపిస్తోందని, 2024లో ప్రపంచ వాణిజ్యం వేగంగా వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

10 నిమిషాల్లో 45 వేల టికెట్లు అమ్మకమా

హెచ్ సి ఎను నిలదీసిన దానం

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడు పోతాయ్..? అంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. హైదరాబాద్ లో జరిగే ఐపిఎల్ మ్యాచ్ లకు టికెట్స్ దొరకక పోవడం దారుణమన్నారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను డీఎస్ఆర్ అకాడమీని నడుపుతున్నానని తెలిపారు. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసానని చెప్పారు. హైదరాబాద్ లో టికెట్స్ దొరకక పోవడానికి ప్రధాన కారణం హెచ్ సీ ఏ అన్నారు. హెచ్ సీ ఏ కంప్లమెంటరీ పాస్ బ్లాక్ లో అమ్ముతుందన్నారు. బ్లాక్ మార్కెట్ లో వేలల్లో టిక్కెట్లు అమ్ముకుంటున్నారని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఉప్పల్ స్టేడియంలో బ్లాక్ మార్కెట్ విక్రయాలు కొనసాగుతున్నాయి.

హెచ్ సీఏ తీరు పై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేస్తామన్నారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్ లో హైదరాబాద్ క్రీడా కారుడు ఉండేలా చూడాలని కోరారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడా కారులు లేకపోవడం దారుణమన్నారు. జెమిని కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయ్? అని ప్రశ్నించారు. టికెట్స్ పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు. బ్లాక్ టికెట్స్ దందా పై వచ్చే మ్యాచ్ లలో జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

మత్తుకు అలవాటుపడి..

హైదరాబాద్, ఏప్రిల్ 5(అక్షరం న్యూస్)

డ్రగ్స్‌కు అలవాటు పడి, మత్తు పదార్థాలు సరఫరా చేయడమే ప్రవృత్తిగా మార్చుకున్న ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ. 2.45 లక్షల విలువ చేసే 15 గ్రాముల ఎండీఎంఏ, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం%్రా%గుంటూరు జిల్లాకు చెందిన పొదిల జైచంద్‌కు ప్రకాశం జిల్లాకు చెందిన సోహన్ అలియాస్ శ్రీధర్ పరిచయమయ్యాడు. సోహన్ బెంగళూరు కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన జైచంద్.. సులభంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొన్నాడు.ఈ క్రమంలో సోహన్ వద్ద ఎండీఎంఏను కొనుగోలు చేయడం ప్రారంభించాడు. గత నెల 26న బెంగళూరులో అతడి వద్దే 20 గ్రాముల ఎండీఎంఏను కొని.. నగరానికి వచ్చాడు. అందులో నుంచి 5 గ్రాముల ఎండీఎంఏను సేవించిన జైచంద్.. మిగిలిన వాటిని విక్రయించేందుకు యత్నిస్తున్నాడు. సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు సన్‌సిటీ, పీ అండ్‌టీ కాలనీలోని జైచంద్ ఇంటిపై దాడులు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి..డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

విద్యుత్ శాఖ ఏఈ రాజేష్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్) తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. తల్లాడ, అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావు పేట పరిశ్రమలు కు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు. మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపిస్తున్నామని ప్రజలు సహకరించాలని కోరారు.

దివ్యాంగులకు లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడు అండగా ఉంటాం ...

ఫాస్ట్ డిస్టిక్ గౌరవ డాక్టర్ కాపామురళీకృష్ణ

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా వారికి కావలసిన సామాగ్రిని అందించడంలో లయన్స్ క్లబ్ వైరా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ అన్నారు. స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్ ఇంటి వద్ద క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన దాతృత్వంతో వైరాకు చెందిన దివ్యాంగుడు ఎలగందుల కోటేశ్వరరావుకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ క్లబ్ లో కొమిరిశెట్టి శ్రీధర్ సభ్యత్వం తీసుకున్న మొదటి సంవత్సరమే క్లబ్లో ఉత్సాహంతో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు వారి కుటుంబ సభ్యుల శుభకార్యాల రోజులలో చేయడంతో పాటుగా వివిధ సందర్భాల్లో వివిధ రకాల ఆర్థిక సహాయాన్ని క్లబ్ కు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ వనమా విశ్వేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, నంబూరు రామారావు, తాడికొండ రాము, మరికంటి రాంగోపాల్, కట్ల సురేష్ వజినేపల్లి చక్రవర్తి, నూకల శ్రీనివాసరావు, వై.బుచ్చిరామారావు, నాళ్ళ గంగాధర్, కొమిరిశెట్టి కృష్ణ, లీలావతి తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

దళిత అస్థిత్వ చైతన్యపు దారి దీపం బాబూ జగ్జీవన్ రామ్

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 5 (అక్షరం న్యూస్):
దళిత అస్థిత్వ చైతన్యపు దారి దీపం బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ లో బాబూ జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత వర్గంలో పుట్టి ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి స్వతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లోనే అత్యంత చిన్న వయస్సులో మంత్రి పదవి చేపట్టి కార్మిక, వ్యవసాయ, కమ్యూనికేషన్, రక్షణ మొదలైన రంగాలలో ఆయన సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, తాడూరి చిరంజీవి, శిఖ బాబు, కొమ్ముల నగేష్, కొమ్ముల రవీందర్, కండె చిరంజీవి, కొమ్ముల రాజు తదితరులు పాల్గొన్నారు.

శాంతి స్వరూప్‌కు ఘన నివాళి..

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో తొలి తరం న్యూస్‌రీడర్‌కు జర్నలిస్టుల అంజలి...

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
దూరదర్శన్ తెలుగు తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆనాటి బుల్లితెర న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ చిత్రపటానికి ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ.. దూరదర్శన్ ఛానల్ తెలుగులో వార్తలు చదివిన తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన చూపిన మార్గం నేటి జర్నలిజానికి మార్గదర్శకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండే మహోన్నత వ్యక్తి శాంతి స్వరూప్ అని, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.
ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం మాట్లాడుతూ శాంతి స్వరూప్ ఆనాడు న్యూస్ రీడర్ గా మంచి గుర్తింపు సంపాదించరని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి. ఎస్. చక్రవర్తి, వెంకటకృష్ణ, పానకాలరావు, తెలుగు ప్రభ శ్రీనివాస్, యాదగిరి, రాజు హోలీ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో లాప్టాప్ కు ఆర్థిక సహాయం..

ఖమ్మం/వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యంలో బీటెక్ చదువుతున్న విద్యార్థి ఉప్పలమడక కు చెందిన ఇన్నపసురి ఉపేంద్ర కు లాప్టాప్ అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది. ఎంతోమంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్ సి లగడపాటిప్రభాకరరావు , జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ ,పారుపల్లి కృష్ణారావు వుయ్యురు రామకృష్ణ , జాలా మహాలక్ష్మి , గోపి ,పాల్గొన్నారు.

దూలం వారి పంచ్చకట్టు వేడుకలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 05 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మంజునాథ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున జరిగిన దూలం వారి పంచ కట్టు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. దూలం రఘు మమత కుమారులు జశ్వంత్, గ్రిషిత్, పంచ కట్టు కార్యక్రమాల్లో పాల్గొని పిల్లల్ని ఆశీర్వదించాడు కార్యక్రమంలో. దూలం జనార్ధన్ వజ్రవ్వ అన్నయలు రమేష్, సంపత్, శ్రిను, ఆది శ్రీనివాస్ వెంట పి ఏ గోలి శ్రీనివాస్, మరియు వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ఏప్రిల్ - 5 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిందం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో (డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు) రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిమల్ల భాను, యువజన కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ సెక్రెటరీ ఆకేని సతీష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ చోటు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల వెంకటేశం, ఎస్. కె మోసిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, సబ్బాని వేణు, పట్టణ ఉపాధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్, బీసీ సెల్ కార్యదర్శి జడల రాజు, తడక వెంకటేష్, ఆడేపు ప్రసాద్, మ్యాన ఆదిత్య, సుంకోజి రాజు, రొండ్ల శ్రీనివాస్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి రండి.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్:
శ్రీ సరస్వతి శిశు మందిర్ శారద నగర్ గోదావరిఖని పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి మీ తోటి సోదర సోదరిమనులకు సీనియర్స్ జూనియర్స్ విద్యార్థులను పూర్వ విద్యార్థి పరిషత్ ద్వారా ఆహ్వానిస్తున్నామని పూర్వ విద్యార్థుల పరిషత్ సిరిగ సంజయ్ కుమార్ కీర్తి నాగరాజులు తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల పరిషత్ వారు మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని బాల్య గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుని విద్యాబుద్ధులు సంస్కారం ఇచ్చిన గురువులను ఆచార్యులను సత్కరించుకునే మహాభాగ్యం ఆశీర్వాదం తీసుకునే గొప్ప అదృష్టం దొరికే గొప్ప అవకాశం అని అన్నారు ఈనెల 7న గోదావరిఖని శారద నగర్ సరస్వతి శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కలయిక ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లింగం సుధాకర్ రెడ్డి, రాజేందర్ అనేక మంది కార్యకర్తలు పెద్దలు పూర్వ ఆచార్యులు పూర్వ ప్రబంధకారిణి సభ్యులు విభాగ్ జిల్లాలలోని అన్ని పాఠశాలల పూర్వ విద్యార్థి పరిషత్ సభ్యులు విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి పాల్గొని మార్గ దర్శనం చేస్తారని 1982 నుంచి చదువుకున్న సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం విద్యార్థులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు విలేకరుల సమావేశంలో పూర్వ విద్యార్థులు సిరిగా సంజయ్ కుమార్ కీర్తి నాగరాజు ఎర్రం సాగర్ గోలికరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో ఘనంగా నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలు...

అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం అనిల్ చౌదరి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందటానికి రామకృష్ణ చేసిన సేవలను వివరించారు. ఆయన రానున్న రోజుల్లోఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, వేమిశెట్టి నున్న రామారావు, వారాల అజయ్, నున్న వెంకటేశ్వరరావు, ప్రకాష్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
భారతీయ సమాజానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపారమైనవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని, ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

టిపిసిసి కార్యదర్శి రాం రెడ్డి గోపాల రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్.

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం 9వ మైలురాయి తండ గ్రామానికి చెందిన భూక్య శ్రీను - లాలి (లేట్)ల కుమారుడైన నాగరాజు-వెన్నెల, మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పాత పోచారం గ్రామానికి చెందిన మచ్చ ఉపేందర్- ఉమా ల కుమారుడు దిలీప్,సంధ్య ల మరియు, కామేపల్లి మండలం కొర్ర తండ గ్రామానికి చెందిన అజ్మీర్ రామ్ సింగ్ - నాగమణి ల కుమారుడు సాయికుమార్ రమ్య ల వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, యుగంధర్ పత్తే మహమ్మద్, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, బావ్ సింగ్, రవి, కిలారి కృష్ణయ్య గుజ్జర్లపూడి రాంబాబు,కొర్ర ద్వాలి,రాములు, రాందాస్,రాజు, వడ్లపూడి దుర్గ,ధనియాకుల రామారావు,నాగేశ్వరావు, పాండ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి గుండెకాయ..

కలిసి మెలిసి పని చేసి విజయం సాధిద్దాం

బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం /వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

పార్టీకి కార్యకర్తలే గుండెకాయ అని, పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మెలిసి పని చేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం వైరాలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మదన్ లాల్ , రాములు నాయక్ తో కలిసి మాట్లాడారు.

కార్యకర్తలు కష్ట పడి పని చేయబట్టే నాయకులుగా తాము ఎన్నో పదవులు అనుభవించామని అన్నారు.కాంగ్రెస్ మాయ మోసపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజల్లో ఇప్పుడు మార్పు వచ్చిందని, అవకాశం కోసం ఎదురు చూస్తూ కసితో ఉన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఏకీభవించి , కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ విజయం నాంది కావాలన్నారు. గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేసి మోసపోయినామని గ్రహించిన ప్రజలు ఈసారి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కసిగా, సైలెంట్ గా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ, జిల్లా ప్రజల వాణిని పార్లమెంట్ లో విపించాలంటే తప్పనిసరిగా బీఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు .బీజేపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఏనాడు పార్లమెంట్ లో ప్రజల పక్షాన నోరు విప్పలేదన్నారు. తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొదటి ఓటు తానే వేశానని గుర్తు చేశారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు కళ్లారా చూశానని, 10 ఏళ్ల అభివృద్ధి ఎలా ఉంది ? ఇప్పుడెలా ఉందో చూస్తున్నామని అన్నారు. తాగు, సాగు నీరు లేక ఎండిన పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయి ,ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లవేళలా కార్యకర్తలకు వెన్నుదన్నుగా అండగా నిలుస్తానని అన్నారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామను గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలన్నారు. నామ గెలుపునకు ప్రతి ఒక్కరం కంకనబద్ధులము కావలన్నారు. కాంగ్రెస్ మాయ, మోసపు మాటలను నమ్మి మోసపోయిన ప్రజలు ఎన్నికల కోసం నిశ్శబ్దంగా కసితో ఎదురు చూస్తున్నారని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే లు మదన్ లాల్, రాములు నాయక్ మాట్లాడుతూ అబద్దాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో మట్టి కరిపించాలని అన్నారు. బీఆర్ ఎస్ కు క్షేత్ర స్థాయిలో బలమైన క్యాడర్, కార్యకర్తలు ఉన్నారని, నామను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దామన్నారు. నామ అజాత శత్రువని, అందరికీ కావాల్సిన నాయకుడు నామను అందరం కలిసి కట్టుగా ముందుకు సాగి, గెలిపించుకోవాలని రాములు నాయక్ అన్నారు. కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో మార్పు వచ్చిందని, ఉత్తమ పార్లమెంటేరియన్ నామను మళ్లీ పార్లమెంట్ కు పంపేందుకు శక్తియుక్తులను ప్రదర్శించాలన్నారు. బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మదన్ లాల్, రాములు నాయక్, కొండబాల కోటేశ్వరరావు, ముళ్ళపాటి సీతారాములు,లాల్ అహ్మద్, రవి, విశేశ్వరరావు, జీవన్,మాదినేని సునీత,కాపా మురళీ కృష్ణ, నంబూరి కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జామా మసీదులో నామ ఎన్నికల ప్రచారం...

దుకాణాల్లో ప్రచారం

ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నామ నాగేశ్వరరావు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం కస్బా బజార్ లోని జామా మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులందర్నీ ప్రత్యేకించి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విడి విడిగా ముస్లిం సోదరులను కలిసి ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా సమీపంలోని వివిధ దుకాణాల వద్దకు కూడా వెళ్లి నామ ఓట్లు అభ్యర్థించారు. తనకే ఓటు వేసి, మెజార్టీతో గెలిపించాలని నామ వారిని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులందరికీ నామ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఖమర్, తాజుద్దీన్, ఫిరోజ్, మగ్బుల్ , తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక డాక్టర్ : బాబు రావు

అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబూరావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.05/ అక్షరం న్యూస్

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని, ప్రతి పండుగ పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తాయని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు అన్నారు. ముస్లిం ల పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాల సందర్భంగా రంజాన్ మాస ఆఖరి శుక్రవారం న స్థానిక గణేష్ టెంపుల్ ఏరియాలోని హెచ్.డి.ఎఫ్సి బ్యాంక్ సమీపంలోని మస్జిదే అబ్దుల్ వహిద్ నందు ముస్లిం సోదరులకు డాక్టర్ బాబు రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి , సామూహిక ప్రార్థనలో పాల్గొని, ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉపవాసదీక్ష పాటించేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారని, ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమేనని ఉద్బోధించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమృత మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ నందు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని ,నిరుపేదలకు తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని ,ఉపవాసాలు నిరుపేదల ఆకలిదప్పికలను తేలుసుకునేందుకు ,వారి పట్ల మనకున్న సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఉద్బోధించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జె.ఎస్ స్మైల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ అధినేత ఎం.డి.షరీఫ్ ,ఉపాధ్యాయ సంఘం నాయకులు దస్తగిర్ ,99టివి జిల్లా బ్యూరో షేక్. ఖాసీం , టీఎ9 న్యూస్ చైర్మన్ ఎం.ఏ.మజీద్ ,అక్షరం కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి.ఫహీం ,జమతే ఇస్లామి హింద్ సభ్యులు ఉమర్ ఫారూఖ్ , జహంగీర్ , షరీఫ్ ,అరిఫ్ , అబిద్ హుస్సేన్ , అబ్దుల్ జబ్బార్ , యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం.

పెద్దపల్లి అభ్యర్థి వంశీకృష్ణను ఓడించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం.

అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎస్సీ కాన్నెస్సీ రచించింది కాకా కుటుంబం కోసమేనా!

ఇంకెన్నేళ్లు రిజర్వేషన్ అనుభవిస్తారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కలువల శంకర్ మాదిగ.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు తీరని అన్యాయం చేశారని జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే మాలకులానికి ప్రాధాన్యతనిస్తూ మాదిగలను అణిచివేస్తున్నాడని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నో ఏళ్లుగా కాక కుటుంబ సభ్యులకే నా! కుటుంబ పాలనకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా మాదిగలందరూ ఐక్యం కావాలని మాదిగ బలం చూపించాలని పెద్దపెల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కలవల శంకర్ మాదిగ మాదిగలకు పిలుపునిచ్చారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్లు,మాలల పాలన కొనసాగుతుందని అందుకు నిదర్శనమే నాగర్ కర్నూల్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తమ్ముడికి టికెట్ కేటాయించారని మల్లికార్జున్ కార్గే మాల కులానికి సంబంధించిన తన అనుచరులకు ఇచ్చారని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తమ కుటుంబానికి అనుకూలంగా మార్చుకుంటూ కాక వెంకట్ స్వామి నుండి మొదలుకొని అన్నదమ్ములు ఇద్దరు వివేక్ వినోద్ వారి తనయుడు వంశీకృష్ణను పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీగా నిలబెట్టడం కుటుంబ పాలనకు కాంగ్రెస్ ముగ్గు చూపుతుంది మాలలకు ఎక్కువ అవకాశాలు ఇస్తుంది పెద్దపెల్లి ఎంపీ నియోజకవర్గంలో 275,000 మంది మాదిగలు ఉన్నారని కేవలం 70000 మాలలు ఉన్న ఈ ప్రాంతంలో మాలలకు కుటుంబ పాలనలకు టికెట్ కేటాయించడం మాదిగలకు అన్యాయం చేయడం పై మాదిగల అంతా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కదిలి రావాలని కాంగ్రెస్కు వ్యతిరేకంగా పనిచేసి కాంగ్రెస్ ఓడించాలని ఎమ్మార్పీఎస్ సత్తాబలం చూపాలని కాంగ్రెస్కు సహకరించకుండా బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతు ప్రకటిస్తున్నామని ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మాదిగల సత్తా చూపుదామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మాదిగ మహాజన్ నాయకులు కలువల శంకర్ మాదిగ మడిపల్లి దశరథం కాజీపేట రాజయ్య గద్దల అనిల్ కుమార్ ఏలూరి రాంబాబు మాతంగి కుమార్ ఉప్పులేటి పర్వతాలు వడ్లూరి రాము పుల్లూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి చిన్నారులకు ఎలక్ట్రానిక్ రాత పలకల బహుకరణ

-రాగంపేట లోని అంగన్వాడీ కేంద్రం లో బహుకరణ

-సరోజన టీచర్ గా వున్న అంగన్వాడీ కేంద్రం లో

-డింగరి శ్రీనివాస్ - జ్యోతి దంపతులు బహుకరణ

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేటగ్రామములోని అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు స్థానిక ఆలయ పూజారి డింగరి శ్రీనివాస్- జ్యోతి దంపతులు తమ కుమారుడు డింగరి సత్యనారయణ జన్మదినం పురస్కరించుకొని 15ఎలక్ట్రానిక్ రాత పలకలు అంద చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు డింగరి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ అంగన్వాడీ కేంద్రం లో బొడ్ల సరోజన అంగన్ వాడి కేంద్రాన్ని ఉత్తమంగా తీర్చి దిద్దడం తోఅనేక మంది దాతలు ప్రతి ఏడుఅంగన్ వాడి కేంద్రానికి అనేక వస్తువులు సమకూర్చినారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ బోడ్ల సరోజన, అంగన్వాడీ ఆయా నజ్మా, చిన్నారుల తల్లులు మహేశ్వరి, లావణ్య, రవళి భాగ్యశ్రీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

మద్రాస్ యూనివర్సిటీలో కట్టెకోలకు సత్కారం

తెలుగు శాఖ అభినందనలు..

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఘన సత్కారం లభించింది. మద్రాస్ మెరీనా బీచ్ ఆవరణ రజతోత్సవ ప్రాంగణంలో శుక్రవారం యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధ్యక్షులు ఆచార్యులు విస్తాలి శంకరరావు అధ్యక్షతన శ్రీ క్రోధి ఉగాది వేడుకలను నిర్వహించింది. వేడుకలలో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన తెలుగు కవులతో మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ చెన్నైకి చెందిన కవయిత్రి నిడమర్తి వసుంధరా దేవి నిర్వహణలో కవి సమ్మేళనం నిర్వహించారు.

ఈ కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య పాల్గొని కవితను ఆలపించారు. అనంతరం చెన్నైకి చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్యులు విస్తాలి శంకరరావులు కట్టెకోలను శాలువతో సత్కరించి, ప్రశంశాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.

హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జి కూల్చివేత పనులను పర్యవేక్షించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..

హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం / నయీమ్ నగర్ /అక్షరం న్యూస్ : హన్మకొండ నయీం నగర్ నాల వద్ద ప్రారంభమైన పాత వంతెన కూల్చివేత పరిశీలించడు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచుస్తున్న నయీం నగర్ ప్రజల కల సాకారమైంది. ఈ రోజు50 ఏండ్ల తర్వాతా కొత్త వంతెన నిర్మాణం కానుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతే సమీప ప్రజలు వరద ముంపు నుంచి బయటపడే అవకాశం.ఉంది.నాళాలు ఆక్రమణకు గురి కావడంతో వర్షాకాలంలో వరద భీభత్సంతో రెండు పర్యాయాలు హన్మకొండ నగరం మునిగి పోయింది. దీని వల్ల ప్రజలు ఆర్థికంగా మానసికంగా క్రుంగిపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉంది కూడా నయీం నగర్ బ్రిడ్జ్ కు శాశ్వత పరిశ్కారజం చూపలేక పోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వర్షాకాలం వరదల సందర్భంగా నాల ఇరువైపులా కాలనీల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నాడు.వర్షాకాలం రాక ముందే మూడు నెలల లోపే పనులు పూర్తి చేసేలా అధికారులను చర్యలు తీసుకోవాలి.పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.పట్టుదల ఉంటె సాధించలేనిది ఏమి లేదు , గత ప్రభుత్వ పాలకులు పజలను పట్టించుకోలేదు అబ్భివృద్ధిని విస్మరించారు, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి .. అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నాడు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, చాడ స్వాతి రెడ్డి, వేముల శ్రీనివాస్, చీకటి శారదా ఆనంద్, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటం రవీందర్, పులి రాజు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మిర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, తోట వెంకట రాజ్ కుమార్, నాయకులు నలుబోల సతీష్, .వి. రాజు, నల్ల సత్యనారయణ, బంక సంపత్ యాదవ్, పల్లకొండ సతీష్, నల్ల మహాత్మ, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నిక నేపథ్యంలో బిజెపి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం

హన్మకొండ జిల్లా /వేద బంకెట్ హాల్ /అక్షరం న్యూస్ :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ వేద బంకెట్ హాల్ లో వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్ అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ విజయానికి తయారీ సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, హనుమకొండ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ పాల్గున్నారు.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథి లుగా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ , కాకతీయ క్లస్టర్ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మరావు, పార్లమెంట్ ప్రబారి డాక్టర్ మురళీధర్ గౌడ్ లు హాజరైయ్యారు.అనంతరం రవికుమార్ మాట్లాడుతూ. వరంగల్ పార్లమెంట్ స్థానం (బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్) గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచే యాలని బూత్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి ఈరోజు వరకు కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొ ంద్దిన లబ్ధిదారులను ప్రత్యేక్షంగా ప్రతి కార్యకర్త కలిసి వారిని మరొక సారి మోడీ గారిని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది.అనంతరం వివిధ పార్టీల నుండి నాయకులు బిజెపిలో చేరారు.ఈ యొక్క సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నా ల శ్రీరాములు, డా. టి రాజేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, కొండేటి శ్రీధర్, పలు డివిజన్ల బిజెపి కార్పొరేటర్లు, రాష్ట్ర మరియు జిల్లా పదాదికా రులు, వివిధ రాష్ట్ర , జిల్లా మోర్చా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షు లు, ఇంఛార్జిలు, శక్తికేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల కృషి చేసిన వ్యక్తి భారత్ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్ని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కమిషనర్ రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33ఏళ్లకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రిగానూ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు, దేశంలోని పేదలు, శ్రామిక ప్రజలు, సగటు మనుషులు, వెనుకబడిన వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వారి హక్కులు, అభివృద్ధికి జగ్జీవన్‌రామ్ తీవ్రంగా కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిషనర్, ఇతర సిబ్బంది పాల్గొని వారు కొనియాడారు.

నిరుపేద వధువు వివాహం కి ఆర్థిక సహాయం చేసిన రామకృష్ణ సేవా సమితి

- **సాంబారి కావ్య వివాహం కి సహాయం చేసిన**
- **చొప్పదండి రామకృష్ణ సేవా సమితి , సభ్యులు,**
- **సేవా సమితి ద్వారా సహాయం చేసిన ఇతర దాతలు**

చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 04 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని నిరుపేద యువతి సాంబారి కావ్య వివాహం నకు చొప్పదండి రామకృష్ణ సేవా సమితి వారు, అలాగే రామకృష్ణ సేవా సమితి ద్వారా ఇతర దాతలు కూడా ఆర్థిక సహాయం చేసినారు. రామకృష్ణ సేవా సమితి వారు చొప్పదండి లో గత కొన్ని సంవత్సరాలనుండి సేవా కార్యక్రమం లు చేస్తున్నారు.మానవసేవే మాధవ సేవ మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ భగవాన్ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో, స్వామి వివేకానంద బోధనలు, రచనల ప్రేరణతో రామకృష్ణ సేవాసమితి చొప్పదండి వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమం లలో భాగం గా చొప్పదండి పట్టణం కి చెందిన నిరుపేద కుటుంబం సాంబారి మంజుల కీర్తిశేషులు సుదర్శనం కూతురు కావ్య వివాహము కు సేవా సమితి సభ్యులు, దాతల ద్వారా సేకరించిన నగదు

రామకృష్ణ సేవా సమితి సభ్యులు అందించిన ఆర్థిక సహాయం :-

1).ఉడుత శంకరార్య 15,000 రూపాయలు ,2). కొక్కుల కనకయ్య 1,116 రూపాయలు, 3).చెట్ల రామ్ కిషన్ 1,116 రూపాయలు, 4).సిరిపురం గంగారం 1,111 రూపాయలు, 5).బొద్దుల వెంకటేశం 500 రూపాయలు, 6).వల్లాల జగన్ 516 రూపాయలు, 7). కొంజర్ల నరేందర్ 516 రూపాయలు, 8).దూస రామస్వామి 516 రూపాయలు, 9).పైడ మహేష్ 1,000 రూపాయలు , 10).రామగిరి రాజయ్య 216 రూపాయలు , 11).సిరిపురం భూమయ్య 516 రూపాయలు, 12)గుప్తదానం 216 రూపాయలు రామకృష్ణ సేవా సమితి సభ్యుల ద్వారా మొత్తం 23,339 రూపాయలు (ఇరవై మూడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు) ను అందించారు.

అలాగే రామకృష్ణ సేవా సమితి ద్వారా సహాయం అందించిన దాతలు:-

1).సింహాచలం హరికృష్ణ 2,000 రూపాయలు 2).కొక్కుల నరేష్ 1,116, రూపాయలు,3).బొద్దుల గంగయ్య పెద్ద పల్లి ఆర్డీవో 1,000 రూపాయలు,4).సింహాచలం ప్రభాకర్ ఆచార్య 1,116 రూపాయలు ,5).తాళ్లపల్లి గంగయ్య -1116రూ00 రూపాయలు 6).పెరుమండ్ల మానస- గంగయ్య 1116 రూపాయలు 7).వడ్లూరి గంగరాజు -1,116 రూపాయలు,8).గోరంట్ల తిరుపతి 1,000 రూపాయలు, 9).రామ్ లక్ష్మణ్ సిసి మిల్లర్ 1,016 రూపాయలు, 10).బొల్లం ప్రవీణ్ 1116 రూపాయలు 11). కొండ శ్రీనివాస్ 1116 రూపాయలు ,12).సాంబారి కనకయ్య 516 ల రూపాయలు మొత్తం 13,344 (పదమూడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు)

అంతా కలిపి అందించిన ఆర్థిక సహాయం మొత్తం 36,683 (ముప్పై ఆరు వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలు) ను నూతన వధువు సాంబారి కావ్య తల్లి మంజుల కి రామకృష్ణ సేవా సమితి వారు నగదు ను అందించారు . ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన సేవా సమితి సభ్యులు, దాతలకు పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలను చొప్పదండి రామకృష్ణ సేవా సమితి వారు తెలియచేసారు.

చొప్పదండిలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ అహర్నిశలు కృషి చేశారన్నారు.పేరొందిన స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని,అతను బాబూజీగా ప్రసిద్ధుడని,భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని అన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని,1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని , ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని అన్నారు.1946 లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్సుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడని, భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడని,అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడని,మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమని అన్నారు.భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ, 1977 లో కాంగ్రెస్‌ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరాడని,తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా 1977-78 మధ్య పనిచేశాడని, అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడని,వరసగా 30 సంవత్సరాల పాటు కేంద్ర శాసనసభ సభ్యుడు,భారత దేశంలో సుదీర్ఘ కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డ్ అతనిసొంతం అని ఆయన సేవల ను కొనియాడారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తురి మహేష్, ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కడారి గంగరాజు,ప్రధాన కార్యదర్శి అరవింద్, ఉద్యోగులు భూమయ్య,అంజయ్య, దినకర్,రత్నం, రాజయ్య, రాజేశం, రాజా మల్లయ్య, రాజాలింగం,మాజీ ఎంపీటీసీ రత్నం,కనకయ్య, మధు, డేవిడ్, శంకర్,నర్సింగరావు,శ్రీనివాస్, అనిల్, ప్రశాంత్, సంపత్, సందీప్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నేడు బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన శనివారం గండిపేట్ మండలం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు పట్లోల్ల రూప రెడ్డి అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 11 గంటల సమయానికి కేవీఎంఆర్ ఫంక్షన్ హాల్‌కు తరలిరావాలని తెలిపారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, రాజకీయవేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఆరాంఘర్, రాజేంద్రనగర్, బుద్వేల్ లో నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆ మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నాయకులు సభ్యులు, పలుగు చెరువు మహేష్, జాగృతి శ్రవణ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 5 : మండలంలోని ఖిలాషాపూర్ లో స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది, ఓటమెరుగని రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసముల్ల కొమురయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మగల కృష్ణ, భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా కోశాధికారి తూడి అంజయ్య, కిలాసాపురం బి.ఎన్.ఆర్ కేస్ గ్రామ అధ్యక్షుడు తాడూరి సిద్దయ్య, కాగితాల ఉప్పలయ్య, కొడిదేటి శంకర్, రాములు, మేడే ఆంజనేయులు, సాగర్ రాములు, గూగుల్ లద్దు నూరి రాజ్ కుమార్ తదితర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లు అర్పించారు.

మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఆరాంఘర్ చౌరస్తాలో భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్ ధనుంజయ ఆధ్వర్యంలో వారికి విగ్రహానికి పూలమాలతో ఘనమైన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ కాలిక్, శాస్త్రి పురం అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, డివిజన్ సెక్రెటరీ ఓం ప్రకాష్, శ్రీరాములు, గోల్కొండ రాజ్ కుమార్, యాదయ్య, కృష్ణ, కిరణ్, విజయ్, మోజెస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ :

మణికొండ శివపురి కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని డప్పు అర్జున్, కోడిచెర్ల చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమన్నారు. భారత అమూల్య రత్న జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని అన్నారు.సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులుగా జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, పురుషోత్తం, నాయకులు వై.నరేష్, సంఘం కిరణ్ కుమార్, సాయి రెడ్డి రాజ్‌నాథ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, రాఘవరెడ్డి, మాయని శివ, డప్పు కిరణ్, కోడిచెర్ల మహేష్, శ్రావణ్ కుమార్, శివ గంగ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జన జాతర సభకు జన సమీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 5:

హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో నేడు(శనివారం) కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు జన సమీకరణ ఏర్పాట్లపై స్టేషన్ ఘనపూర్ లోని సింగాపురం ఇందిర నివాసంలో నియోజకవర్గ ముఖ్యనాయకులతో నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆదినాయకత్వం హాజరయ్యే ఈ సభకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున జన జాతర సభకు హాజరై విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో వివాహానికి హాజరు అయి వధువు వరులను అసీర్వదించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి .కాంగ్రెస్ జిల్లా నాయకులు పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను సోదరుడి రామలక్ష్మణులు రాజ్యం. కుమారుడు గోపీనాథ్ .శ్రావణి ల వివాహ వేడుకలో పాల్గొని వద్దువరులకు వస్త్రములు అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరికపల్లి శ్రీనున్న ఇట్లో శుభకార్యం మా ఇంట్లో శుభకార్యం గా భావిస్తామని మా కుటుంబం లో ఒక సోదరుడు అని మొదటి నుంచి అన్నయ్య తో వున్నారని అన్నయ్య అందు బాటులో లేనందున తను వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, ఎంపీపీ గోసు మధు, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీను, కావూరి శ్రీను, నరేంద్ర నాయుడు, గుండ్ల కోటి, వుటుకురి రంజిత్, నరేష్, చిన్న బాబు ,దొడ్డ బాబు, సోల శ్రీను, దాసరి వీరబాబు, ఎల్లయ్య చందు పాల్గొన్నారు.

కడియం ను కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 5 :

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిక డియం కావ్య గెలుపు కోసం సైనికుల పనిచేసి గెలిపించుకుంటామని ఆయన తెలిపారు, హైదరాబాదులోని తుక్కుగూడ లో జరిగే జన జాతర బహిరంగ సభకు రఘునాథపల్లి మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదాలు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం/రూరల్/కూసుమంచి: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఖమ్మం, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించారు. ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్లో బానోత్ శివలాల్ నాయక్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఖమ్మం రూరల్ మండలం టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో మెట్ల వెంకటనారాయణ కుమార్తె వివాహానికి వెళ్లి దీవించారు. రెడ్డిపల్లి లో శ్రీనివాసరెడ్డి ఫంక్షన్ హాల్ లో దానవాయి గూడెం కాలనీకి చెందిన గుర్రం శ్రీనివాస్ కుమారుని వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం చిన్న తండాలో భానోత్ భాస్కర్ నాయక్ మనవని పుట్టినరోజు వేడుకకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ తినిపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. జుజుల్ రావుపేటలో పెళ్లి వేడుకకు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలో అత్తునూరి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ఏప్రిల్ 5 /అక్షరం న్యూస్: భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం నియోజవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని అన్నివర్గాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. కొత్తగూడెం నియోజకవర్గ వివిధ శాఖల చైర్మన్లు, వివిధ పార్టీల నేతలు , బార్ అసోసియేషన్, సంఘాల నాయకులు పాల్గొని బాబు జగ్జివన్ రామ్ ఘన నివాళులర్పించారు. బాబు జగ్జివన్ రామ్ జయంతి ని పురస్కరించుకుని మొక్కల రాజశేఖర్ మొక్కను నాటి ఘన ఆయన అభిమానాన్ని చాటు కున్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మైలాదేవ్‌పల్లి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబద్ధత, సచిలత, దళిత జనోదరణకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. స్వేచ్ఛా, సమానత్వం, సామాజిక న్యాయం, సంతోషం నిండిన చైతన్యవంతం, సమాజానికి సూచికలన్నది ఆయన విశ్వాసం అని వివరించారు. అదే విధంగా బాబు జగ్జీవన్ రామ్ జీవితం వారు విశ్వసించిన విలువలు మన నడవడిలో కొనసాగిస్తామని, ప్రతి ఒక్కరూ సమాజ అభ్యునతికి పాటుపడాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవాన్ రామ్ గారి స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి, బాబురావు, సదానంద్, కోరని క్రాంతి, తలారి చిన్న, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఘన నివాళి...

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

కూసుమంచి: భారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. పార్టీ శ్రేణులతో సమావేశం: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు.

పొంగులేటి యువసేన కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ..

జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్

బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ హిమాయత్ సాగర్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీజేఎంసీ కమీషనర్ బి.శరత్ చంద్ర హాజరై నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏఓ కృష్ణయ్య, ఏఈఈ రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ఏప్రిల్ 5 /అక్షరం న్యూస్: భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం నియోజవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని అన్నివర్గాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. కొత్తగూడెం నియోజకవర్గ వివిధ శాఖల చైర్మన్లు, వివిధ పార్టీల నేతలు , బార్ అసోసియేషన్, సంఘాల నాయకులు పాల్గొని బాబు జగ్జివన్ రామ్ ఘన నివాళు లర్పించారు. బాబు జగ్జివన్ రామ్ జయంతి ని పురస్కరించుకుని మొక్కల రాజశేఖర్ మొక్కను నాటి ఘన ఆయన అభిమానాన్ని చాటు కున్నారు.

జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం :తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం, మధిర, బోనకల్, ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. నూతన దంపతులకు ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. నిండు నూరేళు ళ్ చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ వేడుకలకు హాజరైన దయాకర్ రెడ్డి..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో శుక్రవారం జరిగిన పలు ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్, ఖమ్మం రూరల్ లోని రాజీవ్ గృహకల్ప, నేలకొండపల్లిలోని బోదులబండ గ్రామాల్లో జరిగిన ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు ఖజ్జూర తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు.ముస్లింసోదరులకు ముందస్తురంజాన్ శుభాకాంక్షలను తెలిపారు.

డిప్యూటీ సీఎం వాహనాన్ని తనిఖీ...

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

డిప్యూటీ సీఎం వాహనం తనిఖీఖమ్మం నుండి మధిర మండలానికి వెళ్తున్న

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వాహనాన్నిశుక్రవారం ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆత్కూర్ మీదుగా వెళ్తున్న ఆయన వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో మంత్రి వాహనంలో నగదు, విలువైన వస్తువులేమీ లభించలేదని, తనిఖీలకు మంత్రి పూర్తిగా సహకరించారని అధికారులు తెలిపారు.

పీఏసీఎస్ చొప్పదండి ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- చొప్పదండి పీఏసీఎస్ పరిధిలోని గ్రామాల్లో
- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన
- చొప్పదండి పీఏసీఎస్ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి

చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., చొప్పదండి ఆధ్వర్యంలో కొలిమికుంట, రుక్మాపూర్,గుమ్లపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను పూర్తిగా శుభ్రం చేసి, ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహిపాల్ రెడ్డి, మోహన్,ముద్దం కుమార్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ సంపాదనలో 2.5శాతం జకాత్ చెల్లించాలి ఎస్.కె.సాబీర్ పాషా

రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన : సాబీర్ పాషా

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఏప్రిల్.05/ అక్షరం న్యూస్బీ స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ విరివిగా జకాత్ చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫయ్ బస్తీ లోని రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించారు. అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో రోజా, ఉపవాసం ఉంటున్న ముస్లిమ్ సోదరులికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం లోని ఐదు మూలస్తంభాలలో నల్గొవది జకాత్ అని, స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ తమ సంపాదనలో కొంత భాగం అనగా 2.5 శాతం జకత్ రూపంలో నిరుపేదలకు సహాయం చేస్తే అల్లాహ్ యొక్క ప్రాప్తి పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్, అబ్దుల్ రబ్, జుబైర్ , మహమ్మద్ ఆఫ్జాల్, సైద్ తాజద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ వాహేద్, సాదిక్ హుస్సేన్, ఫరీద్ ఇబ్రహీం, అభిద్ హుస్సేన్, జాఫర్ ఖురేషి, మహమ్మద్ హమీద్, అన్వార్ సబ్రీ, జావీద్ సటే, ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, అంకుష్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేసి సస్పెండ్ చేయాలి...

- గిరిజనులు, పోలీసులు మధ్య పోడు భూముల ఘర్షణపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి...
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సామేలుపై అక్రమ కేసిన ఎత్తివేయాలి..
- పిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి పోడు భూముల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనులు, గిరిజన మహిళలపై దుర్భాసలాడుతూ, విచక్షణారహితంగా దాడిచేసిన విషయంలో సదరు పోలీసులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, పోడు భూము సాగు విషయంలో జరిగిన గొడవలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటికి తెలియజేయాలని టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మద్దిశెట్టి అజయ్ బాబు మాట్లాడుతూ... సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, చంద్రాయపాలెం గిరిజనులు పోడు సాగు విషయంలో జరిగిన గొడవలో సీఐ తో పాటు వచ్చిన పోలీసులు సహనం కోల్పోయి గిరిజనుల పట్ల అసభ్య పదజాలంతో దుర్భసలాడుతూ విచక్షణ రహితంగా తలలు పగలకొట్టారని ఆరోపించారు. అదనపు పోలీసు బలగాలతో గిరిజనులు, గిరిజనుల మహిళలను పోలీస్ స్టేషన్లోకి తీసుకువెళ్లి విపరీతంగా కొట్టి దాడిచేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుచేయడంతో పాటు సస్పెండ్ చేయాలని, నిజ నిర్ధారణకు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామ్యూల్ జిల్లాలో జన బలగం కలిగి మల్లు నందినికి ఎంపీగా అవకాశం ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేయడం, పొదెం వీరయ్యకు మంత్రి పదవి ఇచ్చి ఆయన సేవలను గుర్తించాలని ప్రజల మధ్య బలంగా మాట్లాడుతున్న మద్దిశెట్టి సామేలుపై రాజకీయ కక్షతో అణచివేసే కుట్ర కొనసాగుతోందని, అందులో భాగంగానే శామ్యూల్ ను అక్రమకేసులో అరెస్టుచేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉమ్మడి జిల్లా ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయాధికారం ఎవరికీ ఎప్పుడూ శాశ్వతం కాదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వేణు...

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి కోసం చలివేంద్రాన్ని వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు శుక్రవారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ ఎండలు మండుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎండ తీవ్రత నుండి రక్షించుకునేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్నకొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఆర్నకొండ, రాగంపేట, పీఏసీఎస్ ఆర్నకొండ పరిధిలోని గ్రామాల్లో
- పీఏసీఎస్ ఆర్నకొండ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు
- ప్రారంభించిన ఆర్నకొండ పీఏసీఎస్ సీఈవో చీకటి కుమార స్వామి

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ అక్షరం(న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆర్నకొండ సహకార సంఘం పరిధిలోని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున ప్రారంభించినారు. పిఏసీఎస్ ఆర్నకొండ పరిది లోని ఆర్నకొండ , రాగంపేట , పెద్ద కురుమ పల్లె, దేశాయిపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సమక్షంలో ఆర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సీఈవో,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చీకటి కుమారస్వామి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రావు 116 వ జయంతి

ఘనంగా నిర్వహించిన వైరా పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, పాలేటి నరసింహరావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను, అది ఆనందరావు, బత్తుల శ్రీను, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తోటకూర గోపి, తెజవత్ బాలమ్మ, షేక్ ఖమ్మం మీరా, వాంకుడోతు భిక్యా, ఏదునూరి శ్రీను, షేక్ జాని, కోమరనేని కిరణ్, వేముల కుమార్, బండారు నాగరాజు, తేజవత్ రాము, తోటకూర వీరబాబు, వేల్పుల భారత్, తేజవత్ స్వామి,రవి తదితరులు పాల్గొన్నారు.

రష్మిక మందన్నా బర్త్‌డే

పుష్ప-2 నుంచి లుక్ విడుదల



ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

యానిమల్ సినిమాతో నేషనల్ వైడ్‌గా స్టార్ స్టేటస్ దక్కించుకున్న కన్నడ కస్తూరి మన రష్మిక మందన్నా జన్మదినం సందర్భంగా హ్యాపీ బర్త్ డే రష్మిక పేరుతో మారు మ్రోగుతోంది. ఈ క్రమంలో పుష్ప-2లో ఆమె లెక్ విడుదల చేశారు. చాలా గంభీరంగా ఉన్న ఆమె లెక్ ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఆమె అప్ కమింగ్ సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్‌లతో సోషల్ మీడియా బద్దలు అవుతుంది. అమె నటిస్తోన్న తెలుగు చిత్రాలకు చెందిన ఫస్ట్‌లుక్‌లు రిలీజ్ చేస్తూ ఆయా చిత్రాల టీమ్స్ రష్మిక జన్మదినాన్ని మరింత క్రేజ్‌గా మార్చేశాయి. ఈ క్రమంలో ఇప్పటికే ష్మిక మందన్నా నటిస్తోన్న మూడు పాన్ ఇండియా చిత్రాలు పుష్ప 2 ది రూల్ నుంచి శ్రీవల్లి లుక్‌ను రిలీజ్ చేయగా, ఆ తర్వాత ది గీతా ఆర్ట్స్ వారి గర్ల్ ఫ్రెండ్ నాగార్జున, ధనుష్‌లతో నటిస్తోన్న కుబేరా చిత్రాల నుంచి కూడా పోస్టర్లు రిలీజ్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈరోజు రష్మిక నామ జపం జరుపుతుండగా.. సామాజిక మాధ్యాల్లో రష్మిక పేరు ప్రథమ స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. ఫ్యాన్స్, సెలబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెళ్లువలా వస్తున్నాయి.

ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ

ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

తాగునీటి ఇబ్బందులు తీర్చాలని శివాలయం బజారు ప్రజల వేడుకలు...

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ఉన్న ఎదల చెరువులో ఉన్న బావి జలంతో నిండుగా ఉన్న జనాల అవసరాల మాత్రం తీర్చలేకపోతుంది. ప్రస్తుత భానుడి భగభగ తో అల్లాడిపోతున్న జనాలు నీళ్ల కరువుతో మరింత ఇబ్బందులు పాలవుతున్నారు. కనీస అవసరాలకు కూడా సరిపోయే అంత నీరు సరఫరా కానీ స్థితిలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. తల్లాడ మండల కేంద్రంలో ఎదుళ్ళ చెరువులో ఉన్న బావి అనేక దశాబ్దాల చరిత్ర కలిగి ఉన్నది. అనేక దశాబ్దాల నుంచి తరతరాల ప్రజల యొక్క అవసరాలు తీరుస్తూ ఎంతగానో ఉపయోగపడింది. ఇంతటి ఎండా కాల తరుణంలో కూడా నీటికి ఇబ్బంది లేకుండా ప్రజల అవసరాలు తీర్చేది.ఒకప్పుడు ఇదే నీళ్లను ప్రజలు తాగేవారు కాలక్రమేన అవి అవసరాల నిమిత్తం వాడుకునేవారు కానీ ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఉపయోగపడనీ పరిస్థితి నెలకొంది. గత కొద్ది సంవత్సరాల క్రితం పంచాయతీ సిబ్బంది మోటార్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు నీరు అందించారు కానీ మోటర్ల సమస్య వల్ల గత కొద్ది సంవత్సరాలుగా దానిని అలాగే వదిలేశారు. ప్రస్తుతం ఎండాకాల తరుణంలో ప్రజలు నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు స్పందించి బావికి మోటర్ ఏర్పాటు చేసి నీటిని ప్రజలకు అందించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

పాత సినిమాలకు కొత్త అతుకులు

అంతగా కనెక్ట్ కాలేకపోయిన ఫ్యామిలీస్టార్

ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కందాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్య తరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళ్ళు పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. దర్శకుడు పరశురామ్ మంచి రచయిత. అతని ముందు సినిమాలు చూస్తే అవన్నీ అర్థం అవుతాయి. అతను, విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో ఇంతకు ముందు వచ్చిన 'గీత గోవిందం' చాలా పెద్ద హిట్ అయిన సినిమా. ఇప్పుడు మళ్ళీ ఈ ఇద్దరూ ఒకటై ఈ 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాతో రావటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. స్వతహాగా సమాజం, కుటుంబ విలువలు ఇలాంటి వాటి గురించి పరశురామ్ ఇంతకు ముందు సినిమాలలో బాగా చెప్పగలిగాడు, ఈ 'ది ఫ్యామిలీ స్టార్' కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ముందుగా చెప్పడంతో కొంచెం ఆసక్తి పెరిగింది.

మధ్య తరగతి కుటుంబంలోకి ఒక ధనవంతురాలు/ ధనవంతుడు సాధారణ మనిషిలా వచ్చి ఆ కుటుంబలో

ఒక సభ్యుడిగా మారిపోయి, ఆ కుటుంబాన్ని వాళ్ళకి తెలియకుండా ఆదుకుంటూ ఉండటం, ఆ తరువాత ఒక చిన్న సంఘటనతో వాళ్ళిద్దరిమధ్య తేడాలు రావటం మళ్ళీ కలుసుకోవటం. ఇలాంటి సినిమాలు చాలానే వచ్చాయి, ఇక్కడ పరశురామ్ కూడా అలాంటి ఒక పాత కథనే ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునికంగా చెప్పాలని అనుకున్నాడు. ఇందు అనే అమ్మాయి ఆ ఇంట్లోకి రావటం, ఆమెతో గోవర్ధన్ ప్రేమలో పడటం, ఆమె ఈ కుటుంబం గురించి రీసెర్చ్ చేసి థీసిస్ రాయటం, వాళ్ళిద్దరి మధ్యలో మళ్ళీ చిన్న తేడాలు రావటం వరకు బాగానే వుంది. అయితే ఇక్కడే పరశురామ్ కొంచెం కథ మీద దృష్టి పెట్టలేదు అనిపిస్తోంది. ఎందుకంటే రెండో సగం మొదట్లో వచ్చే ఈ అమెరికా సన్నివేశాలన్నీ ప్రేక్షకుడికి చాలా బోర్ ఫీలవటమే కాకుండా, అవన్నీ వేరే కథలా అనిపిస్తుంది. రెండో సగం అంతా దానిపైనే ఉండటం అదీ సాగదీసినట్టుగా అనిపిస్తుంది. సినిమాకి ఆయువుపట్టు అయిన పతాక సన్నివేశం కూడా దర్శకుడు అంత బాగా తీయలేదు అన్నట్టుగా అనిపిస్తుంది. ఇక నటీనటుల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ మధ్యతరగతి కుటుంబంలో బాధ్యతలు మోసే అబ్బాయిగా చాలా బాగా చేసాడు. 'గీత గోవిందం' సినిమా తరువాత అటువంటి పాత్రలాగే ఇది కూడా కొంచెం వుంది అనిపిస్తుంది. విజయ్ మంచి ప్రతిభ గల నటుడు తనకిచ్చిన పాత్రల్లో ఇమిడిపోతాడు, ఇందులో కూడా అలానే గోవర్ధన్ పాత్రలో ఇమిడిపోయాడు. కానీ కథ బలంగా లేనప్పుడు అతనుమాత్రం ఏమి చేస్తాడు. ఇక మృణాల్ ఠాకూర్ పాత్ర అంత బలంగా లేదు, అదీ కాకుండా విజయ్, మృణాల్ మధ్య ఆ కెమిస్ట్రీ అంతగా వర్కవుట్ కాలేదు అనిపిస్తుంది. రెండో సగంలో వెన్నెల కిశోర్ వస్తాడు, అతని కామెడీ చూసి చూసి మరీ బోర్ అయిపొయింది. ఏ సినిమాలో చూసిన అదే వినోదం, అవే సన్నివేశాలు అతనివి అనిపిస్తుంది. 'ది ఫామిలీ స్టార్' అనే సినిమా మధ్య తరగతి కుటుంబానికి సంబందించిన కథ అని చెప్పినా, ఆ కుటుంబంలో జరిగే సంఘర్షణలని బలంగా దర్శకుడు పరశురామ్ చూపించలేకపోయాడు.

పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బయోపిక్

ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్)

ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు ఇండియన్ సినీ ఇండస్ట్రీలో బయోపిక్స్ హవా నడుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాది అటల్, ది గోట్ లైఫ్ అంటూ సినిమాలు రాగా ఈ నెలలో మైదాన్ అంటూ అజయ్ దేవ్‌గన్ మరో బయెపిక్‌తో రాబోతున్నాడు. అయితే ఇప్పటివరకు మనం రాజకీయ నాయకులు, సినీ తారలు, క్రీడాకారుల జీవితాలను మాత్రమే బయోపిక్‌లుగా చూశాం. అయితే ఇప్పుడు ఒక పారిశ్రామికవేత్త లైఫ్ స్టోరీ తెరపై ఆవిష్కృతం కానుంది. అదికూడా తెలుగువారు కావడం విశేషం.హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ అంధ్ర పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ అధినేత శ్రీకాంత్ బొల్లా గురించి తెలిసిందే. హైదరాబాద్ సమీపంలోని ఒక చిన్న గ్రామంలో దృష్టి లోపంతో జన్మించిన శ్రీకాంత్ జీవితంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా అన్నింటిని దీటుగా ఎదుర్కొని పారిశ్రామికవేత్తగా ఎదిగాడు. చివరికి హైదరాబాద్‌లో బొల్లాంట్ ఇండస్ట్రీస్‌ను స్థాపించాడు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతుంది. 'శ్రీకాంత్' టైటిల్‌తో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు హీరోగా నటిస్తున్నాడు. తుషార్ హీరానందానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. జ్యోతిక, శరద్ కేల్కర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రబృందం ఇక ఈ పోస్టర్‌లో రాజ్ కుమార్ రావు శ్రీకాంత్ పాత్రలో జీవించాడు అని తెలుస్తుంది. టీ సీరిస్, ఛాక్ అండ్ ఛీస్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృష్ణన్ కుమార్, నిధి పర్మార్ హీరానందానీ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తుండగా.. 2024 మే 10న ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రం రానుంది.

తుక్కుగూడమహాసభను విజయవంతం చేయండి

- మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 5(అక్షరం న్యూస్): రేపు హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ మహాసభను విజయవంతం చేయాలని గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు అన్నారు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బయలుదేరి మహాసభ ను విజయవంతం చేయగలరని గ్రామాల ప్రజలను కోరారు.

జన జాతర సభను విజయవంతం చేయండి..

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 అక్షరం న్యూస్: ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొని ఈనెల 6వ తారీఖున రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగే "కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను" విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెల్కపల్లి లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నాగర్ కర్నూల్/తెలకపల్లి /ఏప్రిల్ 5(అక్షరం న్యూస్) తెల్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు.సందర్భంగా మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల యువజన సంఘం నాయకులు శివ శంకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల చట్టాలను సంస్కరణలను తీసుకువచ్చిన గొప్ప నేత అని కొనియాడారు అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువనాయకులు ఆర్ శివశంకర్, రాకేష్ ,శ్రీకాంత్ ,శివ, సంపత్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 05 అక్షరం న్యూస్: భారతీయ స్వాతంత్ర్య కార్యకర్త మరియు మొట్టమొదటి భారతదేశ కార్మికశాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి లోని బిజెపి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర కార్యకర్తగా మరియు భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు అతను 1971 ఇండో-పాక్ యుద్ధంలో భారతదేశానికి రక్షణ మంత్రిగా ఉన్నాడని దీని ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పడిందని భారతదేశంలో హరిత విప్లవం మరియు భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తుండిపోతుందని బాబూ జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని పేర్కొన్నాడు ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్ చెన్నూరు అసెంబ్లీ ప్రభారి క్యాతం వెంకటరమణ రాష్ట్ర నాయకలు తంగెడ రాజేశ్వర్ రావు బిజెపి పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ కొలనూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ ఈర్ల శంకర్ సంపత్ రావు మట్టశంకర్ బీమారపు సంపత్ దబ్బెట కమలాకర్ రవి తదితరులు పాల్గొన్నారు

గాయత్రి డిగ్రీ , పి.జి. కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 05 అక్షరం న్యూస్: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది గాయత్రి కళాశాలలో చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావడం జరిగింది 5 ప్రముఖ కంపెనీలైన విప్రో ఎమ్మెస్ వి టెక్నాలజీస్ జీకే సాఫ్ట్ సొల్యూషన్స్ టీం లీజ్ డిజిటల్ మరియు యన్నిక్ టెక్ కంపెనీలు పాల్గొనడం జరిగింది విద్యార్థులకు 3 రౌండ్స్ టైపింగ్ గ్రూప్ డిస్కషన్ హెచ్ఆర్ రౌండ్ నిర్వహించడం జరిగింది 205 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొనడం జరిగింది ఇందులో 86 మంది విద్యార్థులు విప్రో-05 ఎమ్మెస్ వి టెక్నాలజీస్ 11 జీకే సాఫ్ట్ సొల్యూషన్స్-45 టీం లీజ్ డిజిటల్-20 మరియు యన్నిక్ టెక్ -05 కంపెనీలో సెలెక్ట్ కావడం జరిగింది ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందిస్తూ నియామక పత్రాలు అందజేశారు మా కళాశాలలో చదివే విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అన్ని రకాలైన నైపుణ్యాలు ఇస్తున్నామని ప్రతి సంవత్సరం క్యాంపస్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు ఈ క్యాంపస్ డ్రైవ్ లో వివిధ కంపెనీల హెచ్ ఆర్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ కంప్యూటర్ డిపార్ట్మెంట్ లెక్చరర్స్ కె కుమార్ ఎంఏ సమద్ శారద మరియు లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది

శాంతి స్వరూప్ లేరనే వార్త బాధాకరం: మంత్రి పొంగులేటి

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్) ఖమ్మం :తెలుగు భాషలో మొదటి టెలివిజన్ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరనే వార్త ప్రతి ఒక్కరిని కలిచి వేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన దూరదర్శన్ లో వార్తలు చదివే తీరు ప్రతి ఒక్కరి హృదయాలకు హత్తుకునేదన్నారు. దూరదర్శన్ పేరు చెప్పగానే ఆయన పేరే గుర్తొచ్చేదని, శాంతి స్వరూప్ చదివే వార్త బాధకరమైనదైన... సంతోషకరమైనదైన ఆయన హవా భావాల్లోనే తెలిసేదని పేర్కొన్నారు. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని తెలిపారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో గుండె పోటుకి గురై ఈరోజు (శుక్రవారం) తుదిశ్వాస విడిచారని తెలిసిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతని తెలియజేస్తున్నట్లు మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 05 అక్షరం న్యూస్: మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ముంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగలైశ్వర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, డి.పి. ఓ. ఆశాలత, మత్స్య శాఖ అధికార భాస్కర్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

8లోగా బియ్యం వేలంలో పాల్గొనుటకు దరావత్తు డి.డి. సమర్పించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు బియ్యం బహిరంగ వేలం

పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -05 అక్షరం న్యూస్: పీడీఎస్ బియ్యం వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని దరావత్తు డి.డి. నీ ఏప్రిల్ 8లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ ప్రదేశాల్లో పౌర సరఫరాలు, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన పిడిఎఫ్ బియ్యం జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల నందు భద్రపరచడం జరిగిందని, ఎంఎల్ఎస్ పెద్దపల్లి వద్ద 3 లక్షల 82 వేల 380 రూపాయల విలువ గల 352.38 క్వింటాళ్లు, ఎంఎల్ఎస్ సుల్తానాబాద్ వద్ద 9 లక్షల 150 రూపాయల విలువ గల 900.65 క్వింటాళ్లు, మంథని వద్ద 43 వేల రూపాయల విలువ గల 43 క్వింటాళ్ల బియ్యం భద్రపరచడం జరిగిందని, వీటిని ఏప్రిల్ 10న బహిరంగ మార్కెట్లో వేలం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఒక వెయ్యి రూపాయలు తిరిగి చెల్లించబడని ధరావత్తుతో సీల్డ్ కవర్లో ఏప్రిల్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని, బహిరంగ వేలంలో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి, వేలం మొత్తం పైకం చెల్లించిన తదుపరి సరుకు స్వాధీనం చేయబడుతుందని, వేలం జరుపుటకు ముందు రోజులలో సరుకును పరిశీలించుకొనుటకు అనుమతించ బడుతుందని, ఏప్రిల్ 10న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో వేలం నిర్వహించడం జరుగుతుందని శ్యామ్ ప్రసాద్ లాల్ ఆ ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ 100రోజుల పాలన కరువు తెచ్చింది..

- ఎంపీ రవిచంద్ర
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్ కి శిరస్సు వంచి నమస్కరిస్తున్న...
- కేసీఆర్ సాగునీటికి కొరత లేకుండా సస్యశ్యామలం చేసిన మహనీయులు..
- కేసీఆర్ రైతు ఉద్యమం మొదలుపెట్టగానే కాలువలకు నీళ్లు వదిలారు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్): రాజ్యసభ సభ్యులు రవిచంద్ర సత్తుపల్లిలో బీఆర్ఎస్ లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహాక సమావేశానికి ఎంపీ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ మధుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2022లో ఇచ్చిన మాట ప్రకారం తనను రాజ్యసభకు తిరిగి పంపారని, వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, ఈ లోకసభ ఎన్నికలలో కూడా 5సీట్లు కేటాయించడం హర్షణీయమన్నారు.సత్తుపల్లిలో శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య అధ్యక్షత ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సన్నాహాక సమావేశం జరిగింది.ఎంపీ రవిచంద్ర ఈ సమావేశానికి లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ పలు సాగు నీటి ప్రాజెక్టులు కట్టి, పెండింగ్ లో ఉన్నవి పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని వివరించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని రైతులు,ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన చెందారు.కాంగ్రెస్ వైఫల్యాలను మనమందరం కలిసికట్టుగా ఎప్పటికప్పుడు అరికడుతూ ముందుకు సాగుదామని,బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మునిసిపల్ ఛైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉమా మహేశ్వరరావు, బీఆర్ఎస్ ప్రముఖులు ఉప్పల వెంకటరమణ, యాగంటి శ్రీనివాసరావు, రామారావు,శంకర్ రావు, వెంకటేశ్వరరావు, హరికృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, పుల్లారావు, అంకం రాజు తదితరులు ప్రసంగించారు.

వడదెబ్బ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏఎన్ఎం నిరంజనమ్మ.
- ఉపాధి హామీ పథకం కూలీలకు గ్రామ ప్రజల కు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ .

నాగర్ కర్నూల్ జిల్లా/ తెలకపల్లి/ ఏప్రిల్ 5(అక్షరం న్యూస్): ప్రస్తుతం ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉందని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదంపొంచిఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య కార్యకర్త నిరంజనమ్మ ప్రజలకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని ఆలేరులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆ పౌడర్ ను త్రాగునీటి లో కలుపు సేవించాలని సూచించారు ఈసందర్భంగా ఆమె వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు వడదెబ్బ లక్షణాల గూర్చి వివరించారు ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని విధిలేని పరిస్థితిలో ఎండలో ఉండవలసివస్తే తల పైన రక్షణకై గుడ్డ లేదా టోపీ ధరించాలని ఆమె సూచించారు. వ్యవసాయదారులు ఉదయం 10 గంటల వరకు మాత్రమే వ్యవసాయ పనులు చేసుకుని మరల సాయంత్రం నాలుగు గంటల తర్వాత వ్యవసాయ పనులకు వెళ్లాలని ఆమె సూచించారు వడదెబ్బకు గురికాకుండా ఎక్కువగా చల్లని పానీయాలు నిమ్మరసం లేదా కొబ్బరినీళ్లు మజ్జిగ వంటి ద్రావణాన్ని తీసుకోవాలని దాంతోపాటు ఆసుపత్రిలో లభించే ఓఆర్ఎస్ ద్రావణాన్ని నీటిలో కలుపుకొని సాధ్యమైనన్ని ఎక్కువసార్లు సేవించాలని ఆమె సూచించారు వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి సరైన గాలి వెలుతురు తగిలే విధంగా చర్యలు తీసుకొని తదుపరి దగ్గరలోని ఆసుపత్రికి 108 వాహనంలో తరలించాలని అన్నారు వడదెబ్బకు గురైన వ్యక్తి లక్షణాలు ఒకేసారి తీవ్రమైన జ్వరం తలనొప్పి తల తిప్పుట వికారం వాంతులు కావడం విపరీతమైన చెమటలు పట్టడం చర్మం పొడిగా మారడం కడుపులో తిప్పినట్లుగా ఉండడం రెండు మూడు సార్లు విరోచనాలకు వెళ్లడం నాడీ వ్యవస్థ బలహీన పడడం రక్తపోటు తగ్గడం దాహం వల్ల నాలుక పిడిచకట్టుకున్నట్లు అవడం శరీరానికి వలసిన నీరు తగినంత లభించక హృదయం మూత్ర పిండాలు మొదలగు సున్నితమైన అవయవాలు తమ తమ పనులు నిర్వర్తించక పోవుట వలన మనిషి చనిపోవడం జరుగుతుందని ఆమే అన్నారు పిల్లలు వృద్ధులు వడదెబ్బ బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్): కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో వివాహానికి హాజరు అయి వధువు వరులను అసీర్వదించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి .కాంగ్రెస్ జిల్లా నాయకులు పెద్ద మునగాల మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను సోదరుడి రామలక్ష్మణులు రాజ్యం. కుమారుడు గోపీనాథ్ .శ్రావణి ల వివాహ వేడుకలో పాల్గొని వద్దువరులకు వస్త్రములు అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరికపల్లి శ్రీనున్న ఇట్లో శుభకార్యం మా ఇంట్లో శుభకార్యం గా భావిస్తామని మా కుటుంబం లో ఒక సోదరుడు అని మొదటి నుంచి అన్నయ్య తో వున్నారని అన్నయ్య అందు బాటులో లేనందున తను వచ్చానని తెలిపారు. రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, ఎంపీపీ గోసు మధు, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీను, కావూరి శ్రీను, నరేంద్ర నాయుడు, గుండ్ల కోటి, వుటుకురి రంజిత్, నరేష్, చిన్న బాబు ,దొడ్డ బాబు, సోల శ్రీను, దాసరి వీరబాబు, ఎల్లయ్య చందు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి,రాష్ట్ర నాయకులు పందుల సంజీవ అన్నారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి,అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుగొండ ఏలీయా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి,రాష్ట్ర నాయకులు పందుల సంజీవ పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.అగ్రవర్ణ ఆధిపత్య ఆగడాలను దిక్కరించి నిమ్న వర్గాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు.బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగేల్లి శ్రీను,ఉపాధ్యక్షులు గద్దలయాక స్వామి,సీనియర్ నాయకులు సోమారపు మదర్,విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకుడు పోలేపాక శంకర్,సీనియర్ నాయకులు కాటం రాంరెడ్డి,దండు శ్రీను,ఈసంపల్లి మల్లయ్య,జల్లె రవీందర్,మిట్ట గడుపుల బిక్షపతి,జలంపల్లి సుధాకర్,జలంపల్లి శ్రీను,లింగాల రమేష్,పానుగంటి సుధాకర్,మంకాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

సగరులను బీసీ 'ఎ' లోకి మార్చాలని మంత్రి శ్రీదర్ బాబుకు సగర సంఘం వినతి

శేరిలింగంపల్లి ఏప్రిల్ 5 అక్షరం ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ' లోకి మార్చాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. శుక్రవారం తుక్కుగూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్...

మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన చీర వీరస్వామి వెంకటమ్మల కుమార్తె వివాహానికి మండల కాంగ్రెస్ నాయకులు,సమ్మి గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన నూతన వధవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,వీరేందర్,గాజుల రవి పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 05 (అక్షరం న్యూస్): వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, మాజీ అధ్యక్షులు పోత్తూరు అనిల్ కుమార్, పెంట రాజు, కే. విద్యాసాగర్ రావు, బొడ్డు ప్రశాంత్ కుమార్, పార్లపల్లి అంజయ్య, నక్క దివాకర్, గుజ్జె మనోహర్, మహిళ న్యాయవాదులు సుజాత, అన్నపూర్ణ ఉన్నారు.

ఖని టిడిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళి

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఏప్రిల్ 5/ అక్షరం న్యూస్: గోదావరిఖని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి టిఎన్ టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ ఉప ప్రధానమంత్రిగా బాబుజగ్జీవన్ రామ్ అన్ని వర్గాలకు సమన్యాయం చేసి గొప్ప స్థానాన్ని గైకొన్నారన్నారు. దళితులకు సమాన న్యాయం చేసినటువంటి గొప్ప నాయకుడని వారిని గుర్తుంచుకొని నివాళులర్పించడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కే నిమ్మకాయలు ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కంది చంద్రయ్య రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షుడు,చల్ల రవీందర్ టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్, గుండబోయిన ఓదెలు సీనియర్ టిఎన్టియుసి నాయకులు, నరెడ్డి స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శి, పెగడపల్లి రాజనర్సు టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కోశాధికారి అండ్ ఆఫీస్ ఇన్చార్జి, బెక్కిం వీరేందర్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, సుందిళ్ల స్వామి ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణలకు రూపకర్త జగ్జీవన్ రామ్..

- బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తాం.
- ప్రజలు మార్పు కోరుతున్నారు..
- రామగుండం అభివృద్ధికి కృతనిత్యంతో పని చేస్తా: ఎమ్మెల్యే మక్కన్ సింగ్,రాజ్ ఠాకూర్.
- బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నతుడు జగ్జీవన్ రామ్,
- మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్.
- దళితులకు అండగా నిలిచిన మహోన్నతుడు జగ్జీవన్ రామ్: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.
- జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేద్దాం: మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్.
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్వాహణలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపానగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు,కొంకటి లక్ష్మీనారాయణ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,రామగుండం మాజీ శాసనసభ్యులు,కోరుకంటి చందర్,బిజెపి నాయకురాలు,కందుల సంధ్యారాణి,తోపాటు పలువురు కార్పొరేటర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా,వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన జయంత్ ఉత్సవాల సభను ఉద్దేశించి రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 40 సంవత్సరాలపాటు దేశంలోనే అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి పదవులను అధిరోహించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, ఈ దేశంలోని దళిత అనగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతులు బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజలు మార్పులు కోరుతున్నారని రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర నుండి చౌరస్తా వరకు జగ్జీవన్ రామ్ మార్గంగా ఆయన నామకరణం చేశారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలన్నారు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసిన మహోన్నతుడు బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. చిన్నతనంలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం రాజకీయాలలో ప్రజాప్రతినిధిగా కొనసాగిన చరిత్ర జగ్జీవన్ రామ్ ది అన్నారు.ఆయన ఆశయాలను అన్ని వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.రామగుండం మాజీశాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడారు.బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతితోపాటు దళిత వర్గాల హక్కుల కోసం కృషిచేసిన గొప్ప త్యాగశీలి అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కొనసాగింపులో భాగంగా దళిత బందు ఇతరత్రా దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు.బాబు జగ్జీవన్ రామ్, దేశ రక్షణలో అనేక క్రియాశీలకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్న గొప్ప మహోన్నతులన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన సభలో, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,కార్పొరేటర్లు,మహంకాళి స్వామి,బొంతల రాజేష్,అడ్డాల గట్టయ్య పెద్దల్లి తేజస్విని,పెంట రాజేష్,,ముస్తఫా,జనగాం కవితా సరోజిని,కుమ్మరి శ్రీనివాస్,కృష్ణవేణి,కాంగ్రెస్ నాయకులు తిప్పారం శ్రీనివాస్,పి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు యుగంధర్,

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బొంకూరి మధు,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్,గౌరవ సలహా దారులు పులిమోహన్,మామిడిపల్లి బాపయ్య, జాతీయ ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,లంక సదయ్య జిల్లా అధ్యక్షులు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,కొంకటి లక్ష్మణ్,జాతీయ కార్యదర్శి మంతెన లింగయ్య,రాష్ట్ర కార్యదర్శి,శనగరపు రామస్వామి,వైస్ చైర్మన్ బూడిద మహేందర్,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కన్వీనర్ పంజా అశోక్,కో కన్వీనర్ గొర్రె నర్సింగరావు, కన్వీనర్ ఇరుకుల్ల రాజనరసయ్య,జిల్లా కమిటీ సలహా దారులు దుబాసి బొందయ్య,జిల్లా కో కన్వీనర్ ఇరువురాల క్రిష్టయ్య,జిల్లా కోకన్వీనర్ గద్దల శశి భూషణ్,జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకుస్,జిల్లా కోకన్వీనర్ పెగడపల్లి నారాయణ,జిల్లా కోకన్వీనర్, దొమ్మటి శేఖర్,జ్యోతి నగర్ పట్టణ అధ్యక్షులురాసపల్లి రవికుమార్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, కనుకుంట్ల సమ్మయ్య తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు,దళిత సంఘాలనాయకులు చిలుక ప్రసాద్,బూడిదసంపత్ (బూడిద సదయ్య) సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, మాల మహానాడు నాయకులు మద్దెల శ్రీనివాస్, రెల్లి సంఘం నాయకులు సింహాచలం,సీనియర్ నాయకులు యాసర్ల చిరంజీవి, పుల్లూరి మహేందర్,జనగామ లింగయ్య,కొండ్ర వెంకటేష్,పేరుక రవి,పెద్దల్లి రామస్వామి,మడి పెద్ది రమేష్,దేవి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

- రైతన్న కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్
- పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ధ్వజం
- బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో లిరైతు సత్యాగ్రహ దీక్ష

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 అక్షరం న్యూస్: గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సరిపడా సాగునీ రంధక పంటలు ఎండిపోయి రైతన్నలు కంటనీరు పెట్టుకుంటే కాంగ్రెస్ సర్కారు పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మరియు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు పెద్ద పెల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో లిరైతు సత్యాగ్రహ దీక్షలి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమ అనంతరం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ బిజెపి నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారాన్ని అందించాలని,మిగిలిన పంట పొలాలు ఎండిపోకుండా డి 83, డి 86 కేనాల్ ల ద్వారా మరొక తడి పంటలకు నీరు ఇవ్వాలని ,కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన గ్యారెంటీలు 2 లక్షల రుణ మాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, వరికి 500 రూపాయల బోనస్ మరియు సాగు నీరు అందక ఎండిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది అన్నారు. అనంతరం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మోడీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ లికలిసి కదులుదాం మరోసారి మోదిని గెలిపిద్దాంలి అనే నినాదంతో ముందుకు సాగుతున్నది. సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ నినాదమే విధానంగా నూట నలభై కోట్ల భారతీయుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతదేశం అనేక అద్భుత విధియాలను సాధించింది. మోడీ గారి నాయకత్వంలో దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా గణనీయంగా పెరిగింది పేదరికం ఘనంగా తగ్గింది వ్యవసాయ అభివృద్ధి ఈ పది సంవత్సరాలలో వృద్ధి చెందినది, భారతదేశం తయారీ రంగంలో ఊపందుకుంది భారత ఉత్పత్తులు ఎగుమతులు పెరిగాయి ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ గారి నేతృత్వంలో సాధించిన ఘనతల జాబితా అనేకం నరేంద్ర మోడీ వంటి సమర్థ నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం అందించిన సుపరిపాలన ఫలితమే ఈ పరివర్తన. 500 సంవత్సరాల అయోధ్య రామ మందిరం ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కాశ్మీర్లో శాంతి ప్రగతి చంద్రయంతి ఆదిత్య యల్వాన్ మంగల్యాండ్ గగన్ వంటి అంతరిక్ష అద్భుతాలు చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడం డిజిటల్ పేమెంట్లు కరోనా సమయంలో ప్రపంచానికి ప్రేరణగా ఉన్నది భారత శక్తి సమస్యలు చాటుతూ విజయవంతంగా %స్త%20 సమావేశాల నిర్వహించడం జరిగింది గత పదిహేళ్లలో 90 వేల స్టాటప్పులు 100 యూనికాన్ల అభిమానం ఇలా ఎన్నో గత ప్రభుత్వాలకు కానీ అనేక అద్భుతాలు విజయాలు నరేంద్ర మోడీ గారి నేతంలో సాధించడం జరిగినది.తెలంగాణలో టిఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ ఏర్పడింది కానీ ప్రజల కష్టాలు మాత్రం తొలిపులేదు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అనేక విధాలుగా మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అదే పంతా కొనసాగిస్తుంది ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ ల పై పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మీన వేషాలు లెక్కిస్తుంది. కాంగ్రెస్ బిఆర్ఎస్ తెలంగాణను వంచించడంలో ఈ రెండు ఒకదానిని ఒకటి మించినవే అన్నారు. ఈ దీక్ష సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు గొట్టముక్కల సురేష్ రెడ్డి అసెంబ్లీ ప్రబారి ఆర్ముల కోసం అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు పొల్సాని సంపత్ రావు నగునూరి వెంకటేశ్వర గౌడ్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్ రాజా మహంత కృష్ణ లావణ్య మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కారంగుల శ్రీనివాస్ కూకట్ల నాగరాజ్ రాజన్న పటేల్ కోదాటి రమణారావు శ్రీకాంత్ వేల్పుల రమేష్ శ్రీధర్ అన్వేష్ పెంజర్ల రాకేష్ సతీష్ ఆడపు రమేష్ రాజేశం పడాల శ్రీనివాస్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

నాగర్ కర్నూల్/తెలకపల్లి/(అక్షరం న్యూస్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజుల పని దినాలు కల్పించాలని అలాగే పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని జరుగుతున్న చోట కనీస వసతులు మెడికల్ కిట్టు, టెంటు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఉపాధి చట్టం నిర్దేశించిన కనీస వసతులను కూడా అధికారులు కల్పించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధి హామీ పథకం పనిచేస్తున్న ప్రతికూలికి సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెలించకుంటే కూలీలతో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నందిపేట భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల కాసన్న, ఉపాధ్యక్షులు జుట్టుక శేఖర్, అలివేల,సహాయ కార్యదర్శి మొగులాలు, లక్ష్మయ్య, జ్యోతి ,పరశు రాములు, లక్ష్మయ్య, పర్వతాలు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ఏప్రిల్ 5 అక్షరం ప్రతినిధి: స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీ లో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి , డాక్టర్ అంబెడ్కర్, జ్యోతి రావు పూలె విగ్రహాలకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా ,సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా?? బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు అని, ఆయన సేవలు దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని, ఆత్మ విశ్వాసమే ఆయుధం గా దళితుల అభ్యున్నతి కోసం మరియు అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు, అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు. ఈ తరం ప్రజలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, నాయి నేనీ చంద్రకాంత్ రావు, హరినాథ్, బాబు రావు, లింగయ్య, గిరి బాబు, ఆంజనేయులు, కృష్ణ, కిరణ్, శ్రీనివాస్, బాబు, నర్సింహ,రవి, సోమయ్య, హరి, విద్యాసాగర్, పింటు, వెంకన్న, నాగేష్, బద్రి,సంతోష్, వినయ్, కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో మక్క సేనులో మంటలు

- పంట నష్టపరిహారాన్ని అందించాలని రైతు మొర

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్05(అక్షరం న్యూస్): మండలంలోని గొడిశాల గ్రామంలో తాడూరి రాజకుమార్ కు చెందిన వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల్లో మొక్కజొన్న వేశారు. తన భూమిలో గల 11 కెవి వైర్ కనెక్షన్ సమస్య కారణంగా షార్ట్ సర్క్యూట్ తో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మక్క సేనులో మంటలు చెలరేగి నిప్పు రవ్వలు ఎగిసిపడి చేతికిచ్చిన మొక్కజొన్న పంటకి నష్టం వాటిల్లింది. ఈ విషయం గమనించిన రాజకుమార్ అతని భార్య చుట్టుపక్కల పొలాల్లోని రైతులు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోనికి తీసుకొచ్చారని ,ఘటన జరిగిన వెంటనే అప్రమత్తం అవడం వలన చుట్టుపక్కల పంట నష్టం జరగలేదని,లేకుంటే తీవ్రస్థాయిలో పంట నష్టం జరిగేదని స్థానిక రైతులు, సంఘటన జరిగిన సమయంలో ఉన్న వ్యక్తులు తెలిపారు.మంటలు ఆర్పే క్రమంలో రాజ్ కుమార్ భార్య వేసవి మంటల వేడికి పొగకు సృహ తప్పి నట్లు తెలిపారు. రెండు ఎకరాల్లో సుమారు రెండు లక్షల రూపాయల వరకు పంట నష్టం జరిగిందని రైతు ఆవేదన చెందుతున్నాడు.ప్రభుత్వం అధికారులు తమను ఆదుకోవాలని రైతు రాజకుమార్ అతని భార్య వేడుకొంటున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు,గొడిశాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ చింతలతకుమార్ ఉన్నతాధికారులు విచారణ జరిపి రైతును ఆదుకోవాలని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలం

- అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం.
- అస్తవ్యస్తంగా వ్యవసాయ రంగం.
- నేడు రైతు నిరసన దీక్ష
- బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైందని అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ లు ఆరోపించారు.శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన అల్లకల్లోలంగా ఉందని, వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని,అవకాశం ఉన్నప్పటికీ పంటలకు నీరు అందించలేకపోతుందని మండిపడ్డారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్ల తమ పరిపాలనలో ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోలేదని గుర్తు చేశారు.పెన్షన్ పై ఆధారపడి జీవించే వారే ఎక్కువ మంది ఉన్నప్పటికీ ప్రభుత్వం దయ లేకుండా వ్యవహరిస్తుందని ఆక్షేపించారు.రైతులు రుణాలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటలకు నీరు అందించాలని, రైతు భీమా, రైతు బంధు ,నిరుద్యోగ భృతి, క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.దీనిలో భాగంగానే నియోజకవర్గాలలో నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు.శనివారం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రైతు నిరసన దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ దీక్షలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్,నడిపెల్లి మురళీధర్ రావు, జావిద్ పాష,పెంట రాజేష్,అచ్చ వేణు,నూతి తిరుపతి, ఆడప శ్రీనివాస్,కృష్ణవేణి,కవిత సరోజన పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం...!

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 05 (అక్షరం న్యూస్): దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న నాయకులందరూ కలిసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామం ఉన్నారు.. వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ జయంతి ఉత్సవాలు తోడ్పడుతాయని అన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు..నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో వారు స్పీకర్ గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్య సమయంలో వారు ఉన్నారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్,ఎంపీటీసీలు వెల్మ నర్సవ్వ బాల్ రెడ్డి,రంగు వెంకటేశం,బొడ్డు రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు సొంగస్వామి యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, రూరల్ మండల అధ్యక్షుడు వకూలాభరణం శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి గంగరాజు,సంఘ సభ్యులు ఎడపల్లి అనిల్,తలారి రవి ఎడపల్లి మహేష్,తలారి సురేష్ ,ఎడపల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ లు అడ్డిక జైపాల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,సోయనేని కరుణాకర్,నాయకులు పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య, వంగపల్లి మల్లేశం, దానే కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొఘ గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు

మద్నూర్ /ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి): డో%శీ%గ్లీ మండలం మొఘ గ్రామంలో ఏర్పార్చిన ఇఫ్తార్ విందులో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు రావు పాల్గొనడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పరమేష్ పటేల్ తెలిపారు. శుక్రవారం రోజున మొఘ గ్రామ జామ మస్జీద్ లో ముస్లిం సోదరులు ఏర్పార్చిన ఇఫ్తార్లో పాల్గొని ఉప వాసాలు ఉన్న వారితో కలిసి ఇఫ్తార్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ ముస్లింల పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులు అందరు అల్లహ యొక్క దైవ భక్తి కొరకు ఒక నెల రోజుల పాటు కఠినమైన ఉపవాసాలు, 5 పూటలా నమాజు, ఖురాన్ యొక్క పఠనలను చేసి దైవ భక్తిని చాటుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇఫ్తార్ విందులో స్థానిక ముస్లిం లు ఎమ్మెల్యే కాంతారావు కు ఖార్జురం తినపించి వారి తో ఇఫ్తార్ నిర్వహించడం జరిగింది. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాంతారావు కు గ్రామస్తులు, ముస్లింలు శాలువా తో సన్మానం చేసి స్వాగతం పలుకడం జరిగింది. ఈ ఇఫ్తార్ పార్టీలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు పటేల్ (కూర్ల), దారస్వార్ సాయిలు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, ఎంపీటీసి నారాయణ, జానీ మియా, ఇమ్రాన్, మొగలా, సంగు పటేల్, పరమేష్ పటేల్, రవి కిరణ్ మంటిగే చౌలవార్ హన్మాండ్లు, యునుస్ పటేల్, జావీద్ పటేల్, విట్టల్ గురూజీ, నాగనాథ్ (మాజీ ఉపసర్పంచ్), వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి , తుకారం, శివ బల్లురే, వాటానాల్వార్ రమేష్, నామ్వీర్ రఘునాథ్, మల్లుగొండ, సుధాకర్ గౌడ్, హన్మంత్ కందర్పల్లి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని 116 వ జయంతి వేడుకలను శుక్రవారం ఖని బార్ అసోసియేషన్ అద్వర్యం లో ఘనం గా నిర్వహించారు.
ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి ,అంటరాని తన నిర్మూలనకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయ మైనవనవన్నారు.ఉపప్రధానిగా ,కేంద్ర మంత్రి గా ,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలన్నారు.బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమం లో అధ్యక్షులు తౌటం సతీష్, కోశాధికారి గుజ్జేటి సత్యనారాయణ తో పాటు ఇతర కార్యవర్గ నాయకులు,రామటెంకి శ్రీనివాస్,పులిపాక ప్రవీణ్ కుమార్.గోసికా ప్రకాష్,బాస అనురాధ,చెల్కల పద్మజ, దూడపాక లింగస్వామి,దామా సంతోష్,ఎం.వరలక్ష్మి, తో పాటు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు గంట నారాయణ,గొర్రె రమేష్,మేడ చక్రపాణి,నడిపల్లి కిషన్ రావు,సిరిగా సంజయ్ కుమార్,ముష్కే రవికుమార్, కుమార్ ముచ్చకుర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్05(అక్షరం న్యూస్): భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు.ఇక్కడ పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రుణ పడి ఉంటాం:లింగాయత్ వర్గస్థులు

మద్నూర్ / ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్ - కామారెడ్డి): కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు పాటు పడే ఏకైక పార్టీ అని లింగాయత్ వర్గస్థులు కొనియాడారు. శుక్రవారం రోజున అవాల్గావ్ గ్రామం లో లింగాయత్ వర్గస్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లింగాయత్ వర్గస్థుల సంక్షేమం కొరకు లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తో లింగాయత్ వర్గస్థులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. లింగాయత్ వర్గస్థుల కొరకు ఇప్పటి వరకు బీజేపీ పార్టీ, బి. ఆర్. ఎస్. పార్టీ పట్టించుకున దాకలాలు లేవని తెలిపారు. కేవలం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లింగాయత్ వర్గస్థులకు ఓసి నుండి బిసి కులం రిజర్వేషన్ కల్పించి లింగాయత్ విద్యార్థులకు యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కార్యాచరణ కు నిదర్శనం అని తెలిపారు. లింగాయత్ వర్గస్థుల యొక్క విద్యార్థుల యొక్క భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దిన కాంగ్రెస్ ప్రభుత్వం కు లింగాయత్ వర్గస్థులు కట్టుబడి ఉండాలని కోరారు. రాబోయే జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ తో పాటు రాష్ట్ర వ్యాప్త ఎంపీ ఎన్నికల్లో లింగాయత్ వర్గస్థులు కాంగ్రెస్ ప్రభుత్వం కు పూర్తి స్థాయి మద్దతు పలికి విజయంలో భాగస్వామ్యం కావాలని అవల్గవ్ గ్రామ లింగాయత్ వర్గస్థులు కోర్కోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో లింగాయత్ వర్గస్థులు విట్టల్, లక్ష్మణ్, గోవింద్,భద్రప్ప, సోమనాథ్, నావనాథ్, మధు, కలప్ప, సిదప్ప, హన్మంత్, బాలాజీ,గణపత్, సురేష్, మారొతి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల నాయకులు...

మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆర్ఎంపీ వైద్యులు అర్వపల్లి శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ నజీర్ అహ్మద్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్,మండల యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్ లు బాధితుడి ఇంటికి చేరుకొని మృతుడు అర్వపల్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అర్వపల్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు...

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు చైర్మన్ రేగుంట నర్సయ్య అధ్వరంలో ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాల వేసి పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మురళి గౌడ్ ,మాజీ ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి ,బందెల ఉదయ్ గౌడ్, గంధ్ర శ్రీకాంత్ రావు, మెరుగు నరేష్ గౌడ్ గుమ్ముల వెంకటేష్, మెరుగు సుభాష్ గౌడ్, లకుమల్ల నారాయణ రామిల్ల లక్ష్మణ్ చొప్పదండి సతీష్ కుశన పెల్లి దుర్గయ్య చెన్న కుమారస్వామి తాటి నాగరాజ ఆల్క సుదర్శన్ మూగల రమేష్ మూగల నర్సయ్య బరిగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ఏప్రిల్ 5 అక్షరం ప్రతినిధి: సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆర్.పి కాలనీలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.

కిడ్నీ మార్పిడికి ఎల్ఓసి ఇప్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్05(అక్షరం న్యూస్): మండలంలోని ఏక్లాస్పూర్ వాస్తవ్యుడు గోదర సంపత్ కుమారుడి కిడ్నీ మార్పిడికై రూపాయలు 2,50,000 రెండోసారి ఎల్ ఓ సి ఇచ్చిన బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.పొన్నం ప్రభాకర్ మాకు పెద్దన్నగా సహాయం అందిస్తున్నందుకు కుటుంబ సభ్యులు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

వేసవిలో ఆరోగ్య సంరక్షణపై ఉద్యోగులకు అవగాహన

రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: ఆర్.జీ -3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని నందు శుక్రవారం వైద్య-ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిప్యూటీ సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఏరియా వైద్య-ఆరోగ్య విభాగం అధికారిని డాక్టర్ పద్మజ వేసవి కాలంలో ఉద్యోగులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ప్రధానంగా ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ఆహారపు అలవాట్ల లో మార్పు రావాలన్నారు.మాంసాహారం, మద్యపానం,ధూమపానం జోలికి వెళ్లకపోవడం మంచిదని వారు అన్నారు.అంతేకాకుండా ఆరోగ్యం కోసం పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.వి.రామారావు, ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, భద్రత అధికారి ఆసీఫ్ యాసిన్, సీనియర్ పి.వో బి.మురళి, పిట్ కార్యదర్శులు రామిళ్ళ మనోహర్ , పోషం తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలి..

- చారిత్రాత్మకంగా తుక్కుగూడ సభ: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 05 (అక్షరం న్యూస్): తుక్కుగూడలో శనివారం జరగబోయే తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు గత ఏడాది సెప్టెంబర్ 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున విజయభేరి సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకుందని అన్నారు. శనివారం తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభ దేశానికే దిశా నిర్దేశం చేయనుందని చారిత్రాత్మకం కానుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంత చిత్తశుద్ధి సంకల్పబలంతో అమలు చేస్తున్నాం అని, తెలంగాణ మాడల్ గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం స్పష్టమైన సందేశం ఇవ్వబోతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ,సిరిసిల్ల నియోజకవర్గం నుండి సుమారు 6000 మందితో జన జాతర సభకు తరలి వెళు న్నామని అన్నారు..దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్సూచి కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో దేశంలో బడుగు బలహీన వర్గాలకు,పేద ప్రజలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు..దేశానికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుంది అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసాను ఈ వేదిక నుంచే విడుదల చేస్తారని.పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు.

వైభోపేతంగా వేణుగోపాల స్వామి ఆలయ ధ్వజ స్థంభం పునః ప్రతిష్ట

రామగిరి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: మండలంలోని కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన కార్యక్రమం వేణు ఆచార్యుల, ఆలయ పూజారి సాగరాచార్యుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమం వలన గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది.వందల సంవత్సరా లకు ఒకసారి జరిగె ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్టు భక్తులు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,ఆలయ చైర్మన్ ధ్వజ స్తంభ దాత కొలిపాక సత్తయ్య,ఎంపీటీసీ కొట్టే సందీప్,బుస మల్లయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని రిటైర్డ్ ఉద్యోగి మృతి

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 05 (అక్షరం న్యూస్): తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ చౌరస్తా సమీపంలో ప్రైవేటు బస్సు ఢీకొని రిటైర్డ్ ఉద్యోగి చిక్యాల సాగర్ రావు(69) మృతి చెందాడు.కరీంనగర్ లోని రామచంద్రపూర్ కాలనీకి చెందిన సాగర్ రావు హుస్నాబాద్ సమీపంలోని గందిపెల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ కి వెళ్లి తన స్నేహితులతో కలిసి కారులో కరీంనగర్ వైపు వస్తున్నాడు.నుస్తులాపూర్ వద్ద కూల్ వాటర్ బాటిల్ కొనేందుకు ముగ్గురితో కలిసి రోడ్డు దాటుతున్నాడు. రోడ్డు చివరన దాటుతున్న సాగర్ రావు ను హైదరాబాదు వైపు వెళ్తున్న ప్రైవేటు బస్సు ఢీ కొట్టింది. ప్రమాదంలో సాగర్ రావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.మృతిని కుమారుడు పక్షవాతంతో మంచానికే పరిమితం కాగా పోస్ట్ ఆఫీస్ లో పనిచేసే రిటైర్డ్ అయిన సాగర్ రావు ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నాడు.మిత్రులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.రామచంద్రాపూర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి ఎల్ఎండి ఎస్సై చేరాలు చేరుకొని ట్రాఫిక్ ని క్లియర్ చేస్తూ మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రామగుండం ఏరియా -1లో గైర్హాజరు అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఏప్రిల్ 5/అక్షరం న్యూస్: అర్.సి.ఓ.ఏ క్లబ్ లో శుక్రవారం రామగుండం ఏరియా1 జిడికె.1 ఇంక్లైన్, 2,2ఎ ఇంక్లైన్,11 ఇంక్లైన్,జిడికె 5 ఒసి, తదితర గనులు డిపార్ట్ మెంట్స్ కు సంబధించిన 138 గైర్హాజరు అయిన ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్జీ-1జియం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆర్జీ-1జియం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగం దాని ఆవశ్యకత గురించి తెలియజేస్తూ,ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి దవఖానలో తగిన వైద్యం చేయించుకోవాలని దీనివలన ఉద్యోగం కాపాడుకున్నవారవుతారని తెలిపారు.ఉద్యోగులు తప్పకుండా విధులకు హజరై నిర్దేశిత మస్టర్లను పూర్తి చేయాలని లేదా ఉద్యోగుల సంబధించి 3సంవత్సరాల గైర్హాజరు మాస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుండి తొలగించబడతారని తెలిపారు.ఉద్యోగులు మరే ఇతర సమస్యలైనా పరిష్కరించడానికి యాజమాన్యం తోడ్పాటునందిస్తుందని తెలియజేసి గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారమార్గం చూపించారు. 2023 సంవత్సరంలో 100 మాస్టర్లు కుడా నిండని ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం రాంమోహన్, పర్సనల్ ఏజియం సి.హెచ్.లక్ష్మినారాయణ, ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, సిఏంఒఏఐ జనరల్ సెక్రటరి కోలా మల్లేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు,అసిస్టెంట్ జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, హెల్త్ అధికారి డా.సుమన్,సీనియర్ పి.ఓ బంగారు సారంగపాణి,అన్ని గనుల సంక్షేమాధికారులు ,ఫిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం..

- వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ..సిపి ఖమ్మం
- ఆపదలో తోడుగా%ా%.మహిళలకు అండగా పూర్తి భద్రతనిస్తున్న ఖమ్మం కమీషనరేట్ షీ టీమ్స్.

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్): ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఐపీఎస్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు. డయల్ 100, వాట్సాప్, క్యూఆర్కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో %ాానజు% టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఖమ్మం కమీషనరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (06 ఏప్రిల్ 2024) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 96 నిర్వహించడం జరిగింది.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 26 మంది అమ్మాయిలు మరియు మహిళలు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. మార్చ్ నెలలో 09 ఫిర్యాదులు రాగ 4 పెట్టీ కేసులు, 3 గురికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. అవగాహన కార్యక్రమాలు 35 నిర్వహించడం జరిగినది. గత కొన్ని రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మరియు పార్క్ వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 06 మందిని ఆకతాయి లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712659222 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలి

- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ

ఖమ్మం/వైరా ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్, వైరా టౌన్, కొణిజర్ల మండలాల సంయుక్త సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వ్యకాస వైరా మండలం కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ కార్మికులు, ఉపాధి కార్మికులు, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. పేదలు తినే ఆహారం మీద ఆంక్షలు పెడుతుందని, పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలు నీరు కార్చి సంపన్నులక్న ఊడిగం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే నూటికి 60 శాతం వ్యవసాయ ఆధారంగా పనిచేస్తున్న చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నూతన జీవోల ద్వారా రెండు పూటలా పని పద్ధతులు ప్రవేశపెట్టిందని, డ్రోన్ సిస్టం ద్వారా పని పర్యవేక్షిస్తూ రోజు కూలి 150 రూపాయలకు మించి ఇవ్వటం లేదని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రద్దు చేసిన సమ్మర్ అలవెన్సులను పునరుద్ధరించాలని, రోజు కూలి కేరళ తరహాలో 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, మెడికల్ కిట్టు, టెంట్లు ఏర్పాటు చేయాలని, బిజెపి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఉపాధికి ఏటేటా బడ్జెట్ తగ్గిస్తూ కూలీల సంఖ్యను కుదిస్తుందని, కేంద్ర బడ్జెట్లో మూడు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడాలని, ఏప్రిల్ 14న రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ జయంతి గ్రామ గ్రామాన జరపాలని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి బిజెపి తెచ్చిన పేను ప్రమాదాన్ని దళితులు, పేదలందరికీ తెలియజేయాలని సూచించారు. ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 21న ఖమ్మంలో జరుగు జిల్లా స్థాయి సదస్సుకు ఉపాధి మెట్లు, వాచర్లు, కూలి మేస్త్రిలు హాజరుకావాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్, మున్సిపల్ పట్టణాలలో కూడా ఉపాధి పనులు ప్రవేశపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూలీలకు సంవత్సరానికి రూ" 12,000, ప్రతి మహిళకు నెలకు రూ" 2500, పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, సాగు భూములు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ, సంఘం జిల్లా నాయకులు చింతపల్లి ప్రసాద్, బోలమాల యోహాను, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, షేక్ రెహనా, షేక్ మజీద్ బి, ఎస్.కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ఎల్ఆర్‌కు 31 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 5 (అక్షరంన్యూస్): విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కోవాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో ఎక్స్.ఎల్.ఆర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గ్లోబలైజేషన్ దృష్ట్య ప్రపంచ పోకడలను అనుసరించి ఉన్నత ప్రమాణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎక్స్.ఎల్.ఆర్ వంటి ప్రముఖ కంపెనీలో తమ విద్యార్థులు 31 మంది ఎంపిక అవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. మూడు దశలలో నిర్వహించిన ఈ నియామకాలలో 258 మంది విద్యార్థులు పాల్గొనగా ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా 124 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్కు అర్హత సాధించారు. కాగా హెచ్.ఆర్ కు 78 మంది అర్హులు అవ్వగా చివరకు 31 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ వార్షిక సంవత్సరంలో ఇప్పటికి 352 మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించామని వారు తెలిపారు. సాఫ్ట్వేర్ టెస్టింగ్ మరియు డెవలపర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకానికి అర్హత సాధించిన వారికి వార్షిక ఆదాయంగ 3.5 - 6.0 లక్షలు అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్ తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నియామకాలను నిర్వహించి తమ కళాశాల విద్యనభ్యసించిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగాన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్.ఎల్. ఆర్ సీనియర్ హెచ్.ఆర్. అవినాష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.